# కర్నూలు | నంద్యాల వార్త

1 జూన్, 2023 గురువారం పేజీలు 4



## గ్రామీణ ప్రజలకు సురక్షిత మంచినీటిని సరఫరా చేయండి

### -పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి : జిల్లా కలెక్టరు

**నంద్యాల, మే 31, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేయాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను అదేశించారు.బుధవారం విసి కాన ఫ్రరెన్స్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ మనోహార్, డ్వామా పిడి రామచంద్రారెడ్డి, డిపిఒ శ్రీనివాసులుతో జిల్లాలోని అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మరమ్మ త్తులకు గురైన బోర్లను రిపేరి చేయించాలని, పైపులైన్ మరమ్మత్తులు చేయించాలన్నారు. నీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రభలకుండా క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని సూచించారు. జగనన్న కాలనీలో ఇంటింటికి కొళాయి కనెక్షన్ పనులు ప్రారంభించాలన్నారు. పెండింగ్‌లో వున్న 116 కమ్యూనిటి శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామి పథకం కింద ఏప్రిల్, మే మాసాలకు సంబంధించి 32 లక్షలకు గాను పెండింగ్‌లో ఉన్న 77 వేల పనిదినాలు గురువారంలోగ పూర్తిచేయాల న్నారు. సన్నా, చిన్నకారు రైతులకు 5 వేల హెక్టార్లలో వివిధ రకాల పండ్ల ఉత్పత్తులకు ఉపాధి హామి కింద పనులు చేపట్టాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కింద పెండింగ్‌లో ఉన్న చెత్త నుంచి సంపద తయారీకేంద్ర పనులు వేగవంతం చేయాలని అదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరం చేయడంతో పాటు తాగునీటికి ఇబ ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత భవనాలు నిర్మాణాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తిచేయకపోవడంపై కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎపీడి, ఇఒఆర్డీ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద పులి సంచారంతో భయాంధోళనలో ప్రజలు



**కొత్తపల్లి,మే 31,ప్రభాతవార్త:** మండలంలోని నీటి ముంపుకు గురైన పాతబట్టువారి పల్లి సమీపంలో పెద్ద పులి సంచరి స్తోందంటూ జనం భయాంధో ళనకు గురి అవుతున్నారు. బుధవారం ఉదయం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే యువకుడు ధ్విచక్రవాహానంపై నీటిముంపు రహాదారి గుండా పగిద్యాల మండలం ఘణపురం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో పాతబుట్టవారి పల్లి సమీపంలో వెళుతుండగా పులి వచ్చిందని భయపడి వాహానం వెనుకకు తిప్పుకొని వేగంగా వచ్చానని కొంత దూరం వచ్చాక తిరిగి చూడగా అది ఎద్దు లేరువాగు వైపు వెళ్ళిందని ఆయువకుడు గ్రామస్తులకు తెలిపాడు. దీంతో జడ్డువారిపల్లి,. సింగరాజుపల్లి, ముసలిమడుగు గ్రామాల ప్రజలు భయాంధోళనకు గురి అవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అటవిశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పాదముద్రలు పరిశీలించారు. అయితే ఇక్కడ ఎద్దులు, గొర్రెలు, మేకలు తిరగడంతో పులి పాదముద్రలు చెదిరి పోయాయని తెలిపారు. మరల పాదముద్రలు పరిశీలిస్తామని ఎఫ్‌ఎస్‌ఏ నాగేశ్వరరావు తెలిపారు.



కౌలు రైతులకు బ్యాంకు రుణం అందని ద్రాక్షగానే మారుతోంది. కౌలు రైతులను అదుకుంటామన్న ప్రభుత్వ అధికారుల హామీలు నీటి మూటలుగానే మిగిలి పోతున్నాయి. సొంత భూములు కలిగిన రైతన్నలతో పాటు జీవనాధారం కోసం కౌలుకు తీసుకొని పంటలను సాగు చేస్తున్న కౌలు రైతులను సైతం అదుకోవాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వాలు ప్రారంభించిన ఈ పథకం అధికారుల చిత్తశుద్ధి లోపం, భూ యజమానుల నిర్లక్ష్యం కారణంగా నీరుగారి పోతోంది. కౌలు రైతులను గుర్తించి వారికి న్యాయంచేయాలన్న ఉన్నతాధికారుల అదేశాలను కిందిస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పాటించడంలేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. కౌలు రైతులను గుర్తించడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు సైతం వున్నాయి. ఉదాహరణకు నంద్యాల జిల్లాలోని ఒక్క కొలిమిగుండ్ల మండలంలోనే సుమారు 500మందికి పైగా కౌలు రైతులు కనిపిస్తున్నా అధికారులు గుర్తించి రుణ అర్హతకార్డులను అందజేసింది మాత్రం కేవలం 120మందికి మాత్రమే. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇదే పరిస్థితులు నెలకొనడంతో కౌలు రైతులకు న్యాయం చేయాలన్న ప్రభుత్వ ఆశయం నేరవేరడం లేదు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు హడావుడిగా గ్రామసభలు నిర్వహించి, తూతుమంత్రంగా కౌలు రైతుల గుర్తింపు పక్రియను అయిందనిపిస్తున్నారని పలువురు విమర్శస్తున్నారు. మరోవైపు గుర్తింపు కార్డులను ఏంతో హర్భాటంగా మంజూరు చేస్తున్న అధికారులు వారికి రుణం మంజూరు చేయించడంలో అసక్తి కనబరచడంలేదు. మరోవైపు అసలు రైతులకే రుణం అందించడంలో చొరవ చూపని బ్యాంకర్లు, కౌలు రైతులకు రుణం మంజూరు చేయడానికి ఏ మాత్రం అసక్తి కనబరచడం లేదన్న విమర్శలు సైతం అధికంగానే వున్నాయి.

*కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :*


• వివరాలు 2లో





- ప్రయోజనం చేకూర్చని రుణ అర్హతకార్డులు
- గత సంవత్సరం కౌలు రైతులకే అందని రుణం
- ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన కౌలు రైతుల గుర్తింపు పక్రియ
- తూతుమంత్రంగా కౌలు రైతుల గుర్తింపు
- కౌలు ఒప్పందాలకు ఆమోదించని భూ యజమానులు

## బైబిల్ సందేశం ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుంది

**కర్నూలు న్యూసిటి, మే 31, ప్రభాతవార్త:**



బైబిల్ సందేశం తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ టీజి భరత్ అన్నారు. నగరంలో సాయిబాబా సంజీవనగర్‌లో విరామ బైబిల్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. వేసవి సెలవుల నేపథ్యంలో క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో 10 రోజుల పాటు బైబిల్ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వ హించిన ర్యాలీలో టీజి భరత్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులు ఆనందిస్తూనే విద్యార్థులకు క్రమశిక్షణ అలవడాలన్న ఉద్దేశ్యంతో ఈ బైబిల్ తరగతులు నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. ప్రతి విద్యార్థి ఈకార్యక్రమంలో పాల్గొని బైబిల్ సందేశం తెలుసుకోవాలన్నారు. అప్పుడే సమా జంలో ఎలా జీవించాలో తెలుస్తుందన్నారు. ఈకార్య క్రమం నిర్వహించిన క్రీస్తు సంఘం నిర్వాహకులను టీజి భరత్ అభినందించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ర్యాలీ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నందుకు టీజి భరత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో క్రీస్తు సంఘం సీనియర్ దైవ సేవ కులు బి ఆనందరావు, దైవ సేవకులు బి ఏ ప్రసాద్ రావు, టిడిపి నేతలు బొల్లెద్దుల రామకృష్ణ, టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు కె రాజ్‌కుమార్, కో-ఆర్డినేటర్ వసంత, తబ్బిత, దివ్య, దీపిక, తేజస్విని, నిష్కల, పల్లవి, ఆర్యరాజన్, రవి, చేతన్, అభి, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల కన్నా.. నాయకులకు ఫంక్షన్లే మిన్న..!

- ఆలస్యంగా మొదలైన కౌన్సిల్ సమావేశం
- ఐదు నిమిషాలకే ముగించేసిన వైనం

**ఆదోని,మే 31,ప్రభాతవార్త :** తమ సమస్యలు తీరుస్తారని ఒక్క వార్డు మినహా మిగిలిన వార్డులన్నీ నాయకుల మాటలు నమ్మి ప్రజలు పాలకపక్షానికి పైనా,కిందా ఒకటే ప్రభుత్వం ఉంది వార్డు స్థాయిలో కూడా ఒకే జెండా ఎగిరితే ఇక మన వార్డు అజెండాలకు సంబంధించిన సమస్యలన్నీ ఒక్కసారిగా తీరిపోతాయని.. తీర్చేస్తామని చెప్పిన నమ్ముకున్న నాయకులను అఖండ మెజార్టీతో గెలిపించి పాలకపక్షానికి ప్రజలు బహుమతిగా ఇచ్చి చట్టసభల్లోకి పంపారు. అయితే పాలకులు ప్రజా సమస్యలను పెడచెవినపెట్టి సగం సంఖ్య కూడా హాజరు కాకుండ మాకు ఫంక్షన్లే ముఖ్యమంటూ ఐదు నిమిషాలకే కౌన్సిల్ సమావేశం ముగించేసిన ఘనత ఆదోని నాయకులకే దక్కింది. ఆదోని మున్సిపల్ హాలులో బుధవారం చైర్మన్ బోయ శాంత అధ్యక్షతన మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 13అంశాలతో పొందుపరిచిన గెజిట్ కాపీతో అధికారులు 11గంటలకు కౌన్సిల్ సమావేశం మొదల వ్వాల్సి ఒది. చైర్మన్లు, కౌన్సిలర్లు ఆలస్యం వలన 11.30గంటలు కావచ్చినా 20మంది కూడా హాజరు లేకుండ సమావేశం మొదలైంది. ఆ సమయంలో స్వీటు,కారాలు తిని మూడు అంశాలు కూడా సరిగా చదివేలోపు వైస్ చైర్మన్ నరసింహులు అన్ని పాస్..పాస్..పాస్..అని చెప్పగా మున్సిపల్ చైర్మన్ కౌన్సిల్ సమావేశం పూర్తయింది. ఫంక్షన్లు ఉన్నాయి వెలదాం పదండి అని చెప్పి 11.40గంటలలోపే సమావేశం ముగించే శారు. గెజిట్ మినహాయించి పురప్రాంతమంతా అభివృద్ధి పథంలోఓ నడుస్తుందన్నట్లు ఒక్క వార్డులో కూడా ప్రజలకు ఎటువంటి సమస్యలే లేవన్నట్లు..?ఆదోని పురప్రాంత ప్రజల కాంక్ష,ఆకాంక్షలు తీర్చేస్తామన్నట్లు కనీసం సమావేశంలో ఒక్కటంటే ఒక్క సమస్య కూడా ప్రజలచే ఎన్నుకోబడిన ఏ ఒక్క నాయకులు లేవనెత్తలేకపోయిన వింత కథ బుధవారం చోటు చేసుకోవడం విడ్డూరం. ఒకరో,ఇద్దరో వాళ్ల వార్డు సమస్యలు చెప్పుకోవాలనుకున్న వారు కూడా గెజిట్ అయిపోయింది. ఇంక సమస్యలపై మాట్లాడకూడదని వైస్ చైర్మన్ హుకుం జారీ చేసేసరికి తీవ్ర నిరుస్తాహానికి లోనై తెచ్చుకున్న అర్జీలను సమావేశంలో బహిరంగంగా చెప్పలేకపోయామని అధికారుల దగ్గరికి వెళ్లి చెవిలో చెప్పే పరిస్థితి వచ్చింది. ఇంతలో మరికొంత మంది కౌన్సిలర్లు కౌన్సిల్‌కి హాజరుకాగా సమావేశం పూర్తయిందని తెలిసేసరికి పాలకపక్షానికి చెందిన నాయకులే 5ని॥ల్లో సమావేశం పూర్తయిందా..?స్వీటు..కారాలు తినడానికి పిలిపించారా..మా జీవితంలో ఇంతటి దరిద్రమైన సమావేశాలు చూడలేదు..?ఇంత మాత్రానికి మమ్మల్ని ఆహ్వానించడం దేనికి అంటూ నెత్తినోరు బాదుకుంటూ పెదవి విరుచుకుంటూ తీవ్ర అసహనంతో వెనుదిరిగారు. ఈ సమావేశానికి మ్యానేజర్ భాస్కర్‌రెడ్డి, రెవెన్యూ విభాగం,శానిటేషన్ విభాగం,మున్సిపల్ ఇంజనీరు విభాగం,మరికొన్ని విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## బాధితా కుటుంబాన్ని పరామర్శించిన గౌరు వెంకటరెడ్డి

- ఆర్థిక సాయం రూ.10 వేలు అందజేత



**గడివేముల, మే31, ప్రభాతవార్త ;** గడివేములలోని స్థానిక ఎరుకలి కాలనీకి చెందిన బాలుడు అనిరుధ్(05) సోమవారం పిడుగుపడి మృతిచెందాడు. పిడుగుపాటుకు గురై బాలుడు మరణించాడన్న విషయం తెలుసుకున్న టీడీపీ పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి బుధవారం నాడు బాధితా కుటుం బాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధితా కుటుంబాలకు వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరయ్యేలా తహసీల్దార్, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొలిఏకాదశి సందర్బంగా.. అహోబిలంలో భక్తుల రద్దీ

**ఆళ్లగడ్డ, మే 31, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బుధవారం జేష్ఠ శుద్ధ ఏకాదశి పర్వదినం సందర ్బంగా శ్రీలక్ష్మినరసింహాస్వామి శ్రీఅమృతవల్లి అమ్మవార్ల దర్శనార్థం వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆలయ వేదపండితులు ఉత్స మూర్తులకు అభిషేకం, ప్రతే ్యక పూజలు నిర్వహించారు. శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన ఏకాదశికావడంతో వైష్ణువులు కఠోర ఉపవాస దీక్షలు చేసి అరాధన అనంతరం భక్తాదులకు భోజనం ఏర్పాటు చేశారు.



## తాగునీటి సమస్యకు స్వస్తి..!

: 1.10 లక్షల మందికి తాగునీటిని అందించే ప్లాంట్ ప్రారంభం

: హాజరైన మేయర్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, కమిషనర్, కార్పొరేటర్లు



**కర్నూలు, మే 31, ప్రభాతవార్త :** కర్నూలు ప్రజల తాగునీటి సమస్యకు నగర పాలక సంస్థ శాశ్వతంగా స్వస్తి పలికింది. దశాబ్దాల చరిత్ర కలిగిన కర్నూలు గడ్డపై సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. భవిష్యతు ్లో కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రజలకు సంపూర్ణ భరోసా కల్పించేందుకు శ్రీకారం చుట్టింది. గత ఏడాది మే 28న మునగాలపాడు పంప్ హౌస్ వద్ద శంకు స్థాపన చేసిన వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ అధు నాతన హంగులతో కొత్తరూపు సంతరించు కుంది. దీనిని బుధవారం నగర మేయర్ బి.వై. రామయ్య, కర్నూలు, నంద్యాల ఎంపిలు డా.సంజీవ్ కుమార్, పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, జరదిడ్డి సుధాకర్, కమిషనర్ ఏ.భార్గవ్ తేజ వారి అమూల్యమైన చేతులతో అట్టహాసంగా ప్రారంభించారు. రూ.15.10 కోట్లతో దాదాపు 1.10 లక్షల మందికి సరిపడా నీటిని అందించే సామర్థ్యం గల ఈ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఎక్కడా ఆలస్యం కాకుండా ఏడాదికే దిగ్విజయంగా పూర్తి చేశారు. ఎకరన్నర స్థలంలో నీటి శుద్ధి కేంద్రం, ఆలమ్ ట్యాంక్, రసాయన హౌస్, బై-పాస్ ఛానల్, ఏరేటర్ లను నిర్మించారు. కార్పొ రేటర్లు, నగర పాలక సంస్థ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారుల నడుమ అంగరంగ వైభ వంగా ప్రారంభోత్సవం జరిగింది. మొదట శిలాఫలకం ఆవిష్కరించి అనంతరం ప్లాంటు ను పరిశీలించారు. తర్వాత నిర్మాణ ప్రణాళిక, పనితీరు ప్రక్రియలను ప్రజా ప్రతినిధులకు కమిషనర్ వివరించారు. అలాగే నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన ఎం.ఈ. శేషసాయి, డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఏఈ జనార్ధన్, ప్లాంట్ నిర్మాణ పరిశీలకుడు మస్తాన్ వలీలను మేయర్, కమిషనర్ శాలువాలతో సత్కరించి అభినందించారు.

ఈ సందర్భంగా బి.వై. రామయ్య మాట్లాడుతూ నగర పాలక సంస్థకు పాలకవర్గం వచ్చిన రెండేళ్లలోనే రూ.225 కోట్ల రూపాయలు తాగునీటి సరఫరాకు ఖర్చు చేశామన్నారు. అందులో రూ.115 కోట్లతో గోరుకల్లు వద్ద సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, నగరంలో 21 వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, త్వరలో శంకుస్థాపన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వివిధ దశల్లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులు వచ్చే వేసవికి పూర్తి అవుతాయని, తద్వారా భవిష్యత్తులో కూడా కర్నూలు నగరంలో తాగునీటి ఎద్దడి ఉండబోదన్నారు. ఎంపిలు సంజీవ్ కుమార్, పోచా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల నిధులను కర్నూలు నగర పాలక సంస్థ సమర్థవంతంగా వినియోగించు కుందని కొనియాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజల అవసరాలను చాలా చక్కగా తీరుస్తున్నారని అభివర్ణించారు. ఎమ్మెల్యేలు హాఫీజ్, కాటసాని, సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కర్నూలు నగరాన్ని విస్మరించిందని, తద్వారా అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొన్నారని విమర్శించారు. వాటికి భిన్నంగా వైయస్ జగన్ సర్కార్ వెనుకబడిన కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటించి అన్ని రకాల అభివృద్ధి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సిద్దారెడ్డి రేణుక, స్టాండింగ్ కమిటీ సభ్యులు వైజ అరుణ, సాన శ్రీనివాసులు, మల్లికా బేగం, కార్పొరేటర్లు పి.షాషావలి, అర్షియా ఫర్హీన్, నిలోఫర్, జుబేర్, యునూస్, ఫర్హాజ్, క్రాంతి కుమార్, విజయలక్ష్మి, కైప పద్మలత, గాజుల శ్వేత రెడ్డి, సిత్ర సత్యనారాయణమ్మ, లక్ష్మికాంత రెడ్డి, నారమణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మిద్దె చిట్టమ్మ, సాంబశివరావు, విక్రమసింహా రెడ్డి, మునెమ్మ, శ్రీనివాసరావు, కృష్ణకాంత్ రెడ్డి, అహ్మద్ హుస్సేన్, నగర పాలక సంస్థ ఎస్ఈ వేణుగోపాల్, పబ్లిక్ హెల్త్ శాఖ ఎస్.ఈ. చంద్రమోహన్, ఎంఈలు పి.వి. శేషసాయి, షాకీర్, ఎం.హెచ్.ఓ. విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్.ఓ. జునైద్, డిసిపి మోహన్, మేనేజర్ చిన్నరాముడు, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, డిఈఈలు గోపాల కృష్ణ, నరేష్, ఏఈలు రాచయ్య, భార్గవి, నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు సర్వం సిద్ధం

: జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ప్రత్యక్ష పర్యవేక్షణ

**కర్నూలు, మే 31, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రాకకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. బుధ వారం పత్తికొండలో రాష్ట్ర ముఖ్య మంత్రి పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వ యకర్త తలశిల రఘురామ్,జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ , జాయింట్ కలెక్టర్ ఎన్.మౌర్య కలిసి సెయింట్ జోసెఫ్ పాఠశాల ఆవరణంలో ఏర్పా టు చేస్తున్న వేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేయాలని ఎస్పీ కి సూచించారు. సభా ప్రాంగణంలో ఉన్న కంపార్ట్మెంట్ లలో ఏ గ్యాలరీ కి సంబంధించిన ఆ గ్యాలరీ నేమ్ బోర్డ్ ఏర్పాటు చేయాలని దేవనకొండ తహాసిల్దర్ ని ఆదేశించారు.సభా ప్రాంగణానికి వచ్చే ప్రజలు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, అలాగే మజ్జిగ, త్రాగు నీరు,స్నాక్స్ ప్రతి ఒక్కరికీ ఇచ్చిన తర్వాత వాటిని మరల తిరిగి డస్ట్ బిన్ లో వేసే విధంగా పారి శుద్ధ్య కార్మికులను సభా ప్రాంగణంలో కేటాయించి ప్రాంగణం అంతా శుభ్రం గా ఉండే విధంగా చూడాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. స్టేజ్ పైన ఎక్కడ కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ ్యమంత్రికి ప్రజలు ఇచ్చిన గ్రీవెన్స్ లో ఏ ఒక్కటి కూడా మిస్ అవ్వకూడదన ్నారు, ప్రజలు ఇచ్చిన గ్రీవెన్స్ కి తగిన ఎండార్స్మెంట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డ్వామా పిడిని అదేశించారు. తదనంతరం పత్తికొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పత్తికొండ నియోజకవర్గానికి తొలిసారిగా వస్తున్నారని అధికారు లంతా సమన్వయంతో పనిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయ వంతం చేయాలన్నారు. పత్తికొండ ప్రజల చిరకాల వాంఛ రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని కూడా చేపట్టారని అందుకొరకు పత్తికొండ ప్రజలు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని శాసనసభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంటెలిజెన్స్ డిఎస్పీ(ఎస్ఎస్జి) రాజారెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనరేట్ జేడి శ్రీధర్,పత్తికొండ ఆర్డీఓ మోహన్ దాస్, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రమణ కాంత్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.














# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ

మొదటి పేజి తురువాయి..

కరీంనగర్ ప్రభాతవార్త: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కరీంనగర్‌లో అత్యంత వైభవంగా నిర్మిస్తూ శంకుస్థాపన చేసామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం పద్మనగర్ ప్రనాంగణంలో తిరుమల తిరుపతి వేదపండితులచే టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ దీవకొండ దామోదర్‌రావు, ఎమ్మెల్యేలు రసమయి, సుంకే రవిశంకర్, ఎమ్మెల్సీలు విప్ల భానుప్రసాద్, కౌశిక్‌రెడ్డి, టిటిడి లెఓకల్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ భాస్కర్ రావు తదితర ప్రముఖల, అశేష జనవాహిని సమక్షంలో శంకుస్థాపన కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది. ఉదయం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావచన, అగ్ని ప్రణయం, కుంభారాధన, విశేష హోమాలు, ఫిలేష్టికలకు, శంఖువుకు, అభిషేకం అనంతరం వేదమంత్రాలతో శంకుస్థాఫన నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. శ్రీ వెంకటేశ్వరుని కృపతోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం సాకారం అయిందన్నారు. ఆలయ స్థలంలో ఆ దేవదేవుడే కోనేరు లాంటి పురాతన బావిని తనకిష్టమైన చింత చెట్టును ఏర్పాటు చేసుకోవడమే ఈ వైభవానికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి కరీంనగర్ ప్రజాప్రతినిధులు ఆలయ అనుమతి కోసం ప్రతిపాదన చేసిన వెంటనే ఏపీ ముఖ్యమంత్రి జగన్‌కి ప్రత్యేకంగా లేఖ రాయడం, కరీంనగర్‌లో పదెకరాల స్థలాన్ని కేటాయించడం, తదనంతరం ఏపీ సీఎం ఆమోదంతో టీటీడీ ఆలయ నిర్మాణానికి అంకురార్పణ జరగడం చాలా సంతోషకరమన్నారు. టీటీడీ 20 కోట్ల నిధులతో ఆలయాన్ని నిర్మిస్తుందని, మిగతా నిర్మాణ నిధులను భక్తులమే సమకూర్చుకుంటామన్నారు. వెయ్యేళ్లకాలంలో దొరికే ఈ గొప్ప కార్యంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమన్నారు. కరీంనగర్ ప్రజలందరికి ఈ అదృష్టం దొరికినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సాయంత్రం అంగరంగ వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం నిర్వహిస్తామని భక్తులు హాజరవ్వాలని కోరారు. అనంతరం టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ ఆలయ నిర్మాణం కోసం మంత్రి గంగులతోపాటు వినోద్‌కుమార్, భాస్కరరావు, దామోదర్‌రావు అభ్యర్థించారని, సీఎం కేసీఆర్ విజ్ఞాపనతో ముఖ్యమంత్రి జగన్ నిర్మాణానికి ఆదేశాలు ఇచ్చారన్నారు. టీటీడీ తరపను 20 కోట్ల నిధులను కేటాయించడంతోపాటు సంపూర్ణంగా తిరుమల మాదిరే క్రతవులు నిర్వహిస్తామని, తిరుమల వేద పండితులు నిరంతరం ఇక్కడే ఉంటారన్నారు. పోటు ద్వారా ప్రసాదాలను సైతం ఇక్కడే తయారు చేస్తామన్నారు. మంత్రి గంగుల కమలాకర్ స్థానిక ప్రజాప్రతినిధులు ఆలయ నిర్మాణంపై చూపిస్తున్న శ్రద్ధ సంతోషం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, తిన్నారా ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుర్మాచలం, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, కరీంనగర్ మేయర్ సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపారాణి హరిశంకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ గౌడ్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతనిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కోల్ సైజర్ యంత్రాన్ని ప్రారంభించిన ఆర్జీత్రీ జీఎం టీ.వి.రావు

**రామగిరి-ప్రభాతవార్త**

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాదించుకోవాలని ఆర్జీత్రీ జీఎం టీ.వి.రావు అన్నారు.బుధవారము ఓసిపిటు క్వారి నందు కోల్ సైజర్ యంత్రాన్ని ఆర్జీత్రీ జీఎం టీ.వి.రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంబించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలోని మొట్టమొదటి సారిగా ఈ కోల్ సైజర్ యంత్రాన్ని ఓసిపిటు లో ప్రారంబించడం జరిగిందని,దీనివలన పెద్దపెద్ద బొగ్గు పెల్లలు వచ్చినప్పుడు దాని సైజును తగించడం కోసం ఈ యంత్రం పనిచేస్తుందని తెలిపారు.,అప్పుడు సులువుగా బెల్టు పైనుండి సైలో బంకర్ వెళ్ళడానికి వీలవుతుందని,యంత్రాలను పూర్తిస్తాయిలో వినియోగించుకోని నిర్దేశించిన లక్ష్యాలను రక్షణతో సాదించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,ఉద్యోగులు పాల్గోన్నారు.



## ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలుముల అంజమ్మ, శ్రీకృష్ణ యాదవ సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా చౌడాలమ్మ కల్యాణమహోత్సవం

**అమ్మవారికి పుస్తెమట్టెలు అందచేసిన బిజెపి నాయకులు లగిశెట్టి శ్రీనివాసు**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** చౌడాలమ్మ కల్యాణమహోత్సవం గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలో బుధవారం అంగ రంగ వైభవంగా జరిగింది. వేద పండింతుల మంత్రోచ్ఛరణలతో అమ్మవారి కల్యాణం జరిపించారు. కల్యాణొత్సవం పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున భోనాలు నిర్వహించారు, భక్తిశ్రద్దలతో మహిళలు అమ్మవారికి ఓడిబియ్యం, మంగళహరతులు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణంలో రాష్ట బిజెపి కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాసు పాల్గొని అమ్మవారికి పుస్తెమట్టెలు అందచేశారు.అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.



# పట్టణ అభివృద్ధి ప్రథమ లక్ష్యం

**అన్ని వార్డులలో అభివృద్ధి పనులు**

**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**

**జగిత్యాల ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ అభివృద్ధి ప్రథమ లక్ష్యమని అందరి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలుపుతామని జగిత్యాల ఇంచార్జీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ పేర్కొన్నారు.బుధవారం జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘం అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన మే-2023 మాసం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో గతంలో కంటే చాలా అభివృద్ధి పనులు చేసుకున్నామని తెలుపుతూ,పట్టణ అభివృద్ధే ప్రదాన ధ్యేయమనే ఉద్దేశ్యంతో జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డుల యందు అభివృద్ధి పనులు నిమిత్తం మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులు రూ.635.95 కోట్లు నిధులు,పట్టణ ప్రగతి నిధులు రూ.70 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్బంగా జూన్ 2వ తారీఖు నుండి 22 తారీఖు వరకు దశాబ్ది ఉత్సవాలు రోజు వారిగా నిర్దిష్ట కార్యక్రమాలతో ఘనంగా ఏర్పాట్లు చేయుటకు రూ.15 లక్షలు,స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా అన్ని వార్డులలో ఆర్ఆర్ఆర్ సెంటర్లు ఏర్పాట్లు చేయుట,మొదలగు ఇంటి ఇంటి కార్యక్రమాల నిర్వహణ,ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాట్లు చేయుటకు రూ.2.50 లక్షలు,త్వరలో బక్రీద్ పండుగ సందర్బంగా ఏర్పాట్లు చేయుటకు రూ.6.85 లక్షలు,త్రాగునీరుకు సంబందించిన క్లోరిన్ గ్యాస్,ఆలం,బ్లీచింగ్‌ఫౌండర్ కొనుగోలు చేయుటకు రూ.15 లక్షలు,15వ ఫైనాన్స్ నిధులచే ఎస్‌డబ్ల్యూఎం కింద పారిశుధ్య మేంటేనెన్సు నిమిత్తం రూ.40 లక్షలు కేటాయించడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో 40 అజెండా అంశములు ప్రవేశపెట్టగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది.పలువురు గౌరవ సభ్యులు పలు సమస్యలను అధ్యక్షుల వారి దృష్టికి తీసుకురాగా అట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్ బి.నరేష్,మున్సిపల్ ఇంజనీర్ జె.రాజేశ్వర్,మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీయర్లు శరణ్‌తేజ,అనిల్,టిపిఎస్ తేజశ్విని,సానిటరీ ఇన్స్పెక్టర్ బాల యెల్లం,జెఏఓ గణేష్,మున్సిపల్ అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

**ఈ ఉత్సవాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి**

**అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సందర్బంగా జిల్లా సమీకృత సముదాయాలంలోని జిల్లా కార్యాలయంలో ఆడిటోరియంలోని, ఆర్డీవోలు,జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను ప్రతి ఒక్కరు పండుగ వాతావరణంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ప్రతి అధికారి వారికి ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం సమయానికి కార్యక్రమాలు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు.ఎ లాంటి అవసరం ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మంద మకరంద్,జిల్లా అధికారులు, ఆర్డీవోలు,సంబంధిత అధికారులు,తదితర అధికారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం సమన్వయంతో పనిచేయాలి





## : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

*బీబీనగర్, మే 31 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పనిచేయాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండల పరిధిలోని నెమరుగొమ్ముల గ్రామంలో విఎల్ఎన్ గార్డెన్స్‌లో కొండమడుగు, గూడూరు, జైనపల్లి, మహాదేవ పురం, జెమీలాపేట, నెమరుగొమ్ముల, ాయరావు పేట, జియాపల్లి, జియాపల్లితండా, మీది తండా గ్రామాల్లోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు. తెంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. బిఆర్ఎస్ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి విస్తృ త ప్రచారం కల్పించా లన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మండల, గ్రామాల నాయకుల మధ్య సమన్వయం లోపించిందని, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమన్వయపర్చాలని కోరారు. అందరూ ఐక్యమత్యంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుంద న్నారు. రానున్న ఎన్నికల్లో భువనగిరిలో పైళ్ల శేఖర్‌రెడ్డి, రాష్ట్రంలో కేసిఆర్‌లు హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయ మన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా డిఎంహెచ్ఓ డా॥కె.మల్లికార్జున్‌రావు ఆదేశాల మేరకు బుధవారం తంగడపల్లి పిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా॥యశోద, సూపరిండెంట్ డా॥ఎం.సుమన్ కల్యాణ్‌లు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులను బహిరంగ ప్రదేశాల్లో వాడటము నిషేదించామని, ఈ ఏడాది నినాదం మనకు ఆహారం కావాలి.. పొగాకు కాదు అని పొగతాగడం, దర్జ, నమలడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదంతో పాటు గుండెజబ్బులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో అవగాహన సమావేశం, సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి వైద్యాధారిణి అలివేలు, డా॥ కాటం రాజు, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# మల్కాపురంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ శివారులో తుర్కగూడెం రోడ్డులో సుమారు 60 నుంచి 65 ఏళ్ల మధ్య వస్సు గల గుర్తు తెలియిన వ్యక్తి మృతదేహం బుధవారం పోలీసులు గుర్తించారు. బిక్షాటన చేసుకుంటూ వస్తూ పిట్స్, ఇతర ఆరోగ్య సమస్యల కారణంగా అక్కడ పడిపోయి మృతి చెందినుట్లగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తూ ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపతున్నట్లు ఎస్ఐ పాండు తెలిపారు.

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం : టి.పిసిసి ప్రధాన కార్యదర్శి చల్లమల్ల

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టి.పిసిసి ప్రధాన కార్యదర్శి, మునుగోడు ఇంచార్జీ చలమల్ల కృష్ణారెడి ్డ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, డి.నాగారం గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి కృష్ణా రెడ్డి నాయకత్వంను బలపర్చుతూ బుధవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇక నుంచి ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ మునుగోడులో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం కోసం సైనికుల్లా పని చేయా లన్నారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీని వీడిన వారు సైతం పార్టీలోకి వచ్చేందుకు సుముఖంగా ఉన్నారని, పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సరైన సమయంలో సముచి ప్రాధాన్యత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఊదరి శ్యామ్‌సుందర్, కేతరాజు అచ్చ య్య, పన్నాల రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి మల్కాపురం నర్సింహా, రాసల జంగయ్య, బండి ముత్యం, ఇట్టగోని మురళి, ఊదరి నర్సింహా, ఏదుళ్ల నరేందర్‌రెడ్డి, యానాల మధన్‌రెడ్డి తదితరు లుండగా, కాంగ్రెస్‌లో చేరిన వారిలో డి.నాగారం కు చెందిన హజరత్, కంచుకట్ల సాయి చౌటుప్పల్‌కు చెందిన పబ్బు వినోద్, రావుల రాహుల్ రెడ్డి, ఊదావత్ జయంత్, చామల నాగేందర్, తంగడపల్లికి చెందిన ఉప్పరగోని అంజయ్య, అంతటి యాదయ్య, బాషయ్య లున్నారు.

# విద్యుదాఘాతానికి గురై గేదె మృతి

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామంలో సమిరెడ్డి రాంరెడ్డికి చెందిన బ ర్రెదూడ విద్యుదఘాతానికి గురై మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. బాదిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పిడుగుపాటుకు గురై విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయి. విద్యుత్ వైర్లు తెగి పడిన ప్రాంతంలో మేత కోసం వెళ్లిన దూడల విద్యుదాఘాతానికి గురై మృతి చెందినుట్ల తెలిపారు. ఈ మేరకు పశువైద్యులు, విద్యుత్ సిబ్బంది సంఘటన స ్థలానికి చేరుకుని పంచనామ నిర్వహించారు. బాదిత రైతుకు పరిహారం అందించాలని పలువరు రైతులు కోరారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పాటుపడాలి

## : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల

*సంస్థాన్‌నారాయణపురం, మే 31 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయలాని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి కోరారు. మండంలోని సర్వేల్ గ్రామ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 ఏళ్ల కాలంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలకు ఆయా ప్రభుత్వాలపై నమ్మకం పోయిందన్నారు. ప్రజా వ్యతిరేక విధనాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. షేక్ షబ్బీర్‌ను ఏకగ్రీవంగా గ్రామశాఖ అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, రాసమల్ల యాదయ్య, ఎండి.అక్బర్ అలీ, చిలుకరాజు లక్ష్మయ్య, చాపల నర్సింహా, పాండు, బొల్ల సత్యనారాయణ, వీరమల్ల స్వామి, ఎర్ర వెంకటేశం, చిలువేరు నర్సింహా, జెలాల మార్కండేయ, మానుపాటి సతీస్, గుత్తా ఈశ్వర్‌రెడ్డి, గాదె శంకరయ్య, హరి, అంజయ్య, యాదయ్య, శంకర్‌రెడ్డి, నరేష్, వినోద్, మహేష్, బోయ నర్సింహా, రాజురెడ్డి, చాడ శ్రీను, శంకర్, నల్లబోతు రాజు తదితరులున్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

*చౌటుప్పల్, మే 31 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాయల 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 3 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు బుధవారం ఆలయ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళిల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఉత్సవాలకు సర్బంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తూర్పాటి శంకర్, అల్గుబెల్లి అనిల్, అంతటి రాము, చెవ్వగోని వెంకటేశం, పెద్దగోని రమేష్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, చెవ్వగోని మహేష్, ఆలయ అర్చకులు ఓంకార శాస్త్రి, మంచికంటి రమేష్, సూర్యనారాయణ, కర్నాటి శ్యామ్ తదితరులున్నారు.



# మాజీ సీఎల్‌పీ నేత జానా పరామర్శ

*హాలియా, ప్రభాతవార్త. మే 31:*



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్‌ను మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల శ్రీనివాస్ తల్లి రావుల అకుమంచమ్మ మృతి చెందడంతో వారి ఇంటికి వచ్చి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## విఓఏల సమ్మె మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ మేరకు సమ్మె విరమిస్తున్నాం

*తిప్పర్తి, మే 31, ప్రభాతవార్త:*

ఐకెపి వివోఏల సమ్మె డిమాండ్లపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీతో విఓఏల సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ అన్నారు. బుధవారం ఐకెపి విఓఏల సమ్మె శిబిరంలో గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45రోజులుగా జరుగుతున్న విఓఏల సమ్మెకు ప్రభుత్వం స్పందించి ప్రభుత్వానికి కొంత సమయాన్ని ఇవ్వండి అని సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సెర్ప్ ఉద్యోగులు గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ. 26వేలు



ఇవ్వాలని 10లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్లపై తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న నేపథ్యంలో మంగళవారం హైద్రాబద్‌లో ఆ యూనియన్ ప్రతినిధుల బృందంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు యూనియన్‌తో చర్చలు జరిపి చర్చల మీద సానుకూలంగా స్పందించి త్వరలో సమ్మె డిమాండ్లను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మంత్రాల మంగమ్మ, ఐకెపి విఓఏల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి, లెంకల వసంత నాగరాజు, మల్లయ్య, విజయపార్వతి సువర్ణ పుష్ప, యాదమ్మ, అన్నపూర్ణ, స్రవంతి, రమణ, సంధ్య, సునీత, రాణి, అశ్విని, రేణుక, నాగమ్మ, రుమాన, జయమ్మ, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

## పల్స శ్రీనుగౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం

*నకిరేకల్,మే 31, ప్రభాతవార్త:*


భారతీయ జనతా పార్టీ నకిరేకల్ పట్టణ అధ్యక్షులు పల్స శ్రీనుగౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు ఐతగోని అనిత మాట్లాడుతూ తెలంగాణ రేపు వచ్చే ప్రభుత్వం బిజెపి కాబట్టి ప్రజలు కూడా బిజెపి ప్రభుత్వాన్ని ఆధరిస్తున్నారని తెలిపారు. కావున ప్రతి కార్యకర్త ఒక్కొక్క సైనికుడై కమలం పువ్వుని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని ప్రవేశపెట్టిన పథకాలను గడప గడపకు తీసుకెళ్ళాలని కార్యకర్తలకు దిశ నిర్ధేశం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శిలు మైల శ్రీనివాస్, అప్పం



అంజయ్య, ఉపాధ్యక్షులు వనం వేణు, సింగిరెడ్డి, శ్యామ్‌రెడ్డి, ఎస్‌సి మోర్చా పట్టణ అధ్యక్షులు చినేని జానీ, కోశాధికారి మిర్యాల యాదగిరి, సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ కోట శ్రీను, కేంద్ర ప్రభుత్వం పథకాల నియోజకవర్గ కన్వీనర్ నడికుడి నవీన్, ప్రశాంత్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి

*గుర్రంపోడ్, మే 31, ప్రభాతవార్త:*



శ్రీ శివసాయి ఫంక్షన్ హాల్ దర్వేశిపురం నందు నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడ్ మండలం, కొత్తలాపురం గ్రామ వార్డు నెంబర్ బెజవాడ వెంకటయ్య కుమార్తె, కుమారుడు కళ్యాణి, జగన్ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ యంసి కోటిరెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. వీరితో పాటు జెడ్పిటిసి గాలి రవికుమార్ గౌడ్, తిరుమలగిరి (సాగర్) మండల యంపిపి భగవాన్ నాయక్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రావుల పాటి భాస్కర్, మండల రైతు బంధు సమితికో ఆర్డినేటర్ బల్గురి నగేష్, మొసంగి సర్పంచ్ కృష్ణప్రసాద్, మాజీ మండల అధ్య క్షులు గుండెబోయిన కిరణ్‌కుమార్ యాదవ్, బొమ్ము అశోక్, ఉపసర్పంచ్ ఆడేపు లింగయ్య, యానక వేణు, చల్ల యాదగిరి,పాల్గొన్నారు.

## ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ డాక్టర్ పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

*కేతేపల్లి, మే 31, ప్రభాతవార్త:*



ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ డాక్టర్ పాల్ విశ్వనాథం ఆధ్వర్యంలో చెరుకుపల్లి గ్రామంలో 20 మందికి పేదలు వితంతువులు అంగవైకల్యం కలిగిన వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానకి పాస్టర్ జిల్లా శాంత కుమార్ అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ బొస్క ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఇట్లాంటి సామాజిక సేవా కార్యక్రమాలు పేదవారికి వితంతువులకు అంగవైకల్యం కలిగిన వారికి ఎంతో ప్రోత్సాహకరంగా ఆదరణగా ఉంటుంది ఇది నిర్వహించిన ప్రేమ్ స్వరూప్ మినిస్ట్రీస్ వారికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రభాకర్, లింగయ్య, షాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అవిశ్వాస తీర్మానం

### పంతం నెగ్గించుకున్న వార్డు సభ్యులు

*కోదాడ రూరల్, మే 31 ప్రభాతవార్త*



మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో ఉప సర్పంచ్‌పై ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానం బుధవారం ప్రశాంతంగా అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పోలీస్ పహారాలో 144 సెక్షన్ విధించి అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవిశ్వాస తీర్మానంలో మొత్తం వార్డు సభ్యులు 8 మంది ఉండగా ఐదుగురు వార్డు సభ్యులు హాజరయ్యారు. అవిశ్వాస తీర్మానం చేతులు ఎత్తి నిర్వహించారు. దీంతో ఐదుగురు వార్డు సభ్యులు కూడా చేతులెత్తి ఓటు వేశారని ఆర్డీవో కిషోర్‌కుమార్ తెలిపారు. దీంతో వార్డు మెంబర్లు కొంత మంది వాళ్ల అనుకున్న పంతం నెగ్గించుకున్నారు. మొదటిసారి వాయిదా పడిన అవిశా ్వస తీర్మానం రెండోసారితో ఎట్టకేలకు తెరపడడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

*కేతేపల్లి, మే 31, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండల ఇనుపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మండల నగేష్ యాదవ్ మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి దహనసంస్కారాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కేతేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెగోని వెంకన్నగౌడ్, శ్రీను సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కీలకం

*మునగాల, మే 31 ప్రభాతవార్త*



గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు కీలపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కిరేణిలో ఫౌల్ట్రీ ఫారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుండి రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పెంచుకుంటూ వస్తున్నారన్నారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా గ్రామీణ నిరుద్యోగిత తగ్గడంతో పాటు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అవుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఫౌల్ట్రీ ఫారాలు, డెయిరీ ఫారంల ఏర్పాటుకు రుణాలు అందజేస్తుందన్నా.రు. స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకునే వారికి తన వంతు సహకారం అంది స్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కట్ట సతీష్‌కుమార్, దుర్గారావు, సాంబయ్య, వెంకన్న, వెంకటరామయ్య, సర్పంచ్ రాజు, బ్రహ్మం, నందిగామ సైదులు, వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి బడిబాట

*కోదాడ టౌన్, మే 31 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం, 20న విద్యా దినోత్సవంతో పాటు 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను భాధ్యతగా నిర్వహించాలని కోదాడ డివిజన్ విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స ందర్భంగా ఆయన బడిబాటకు సంబంధించిన కార్యాచరణ షెడ్యూల్‌ను వెల్లడించారు. నేడు ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాలు, ఆశా కార్యకర్తలతో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభ నిర్వహించాలని తెలిపారు. సభలో బడిబాట లక్ష్యాలను సాధించడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల స్థాయిలో రోజు వారీ కార్యక్రమంలో భాగంగా 3వ తేదీ నుండి 9వ తేదీ వరకు విద్యార్థుల నమోదు, డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి: స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమార్

*హాలియా, ప్రభాతవార్త. మే 31:*



తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని జూన్ 2వ తేదీ నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఘనంగా జరుపుకోవాలని నియోజకవర్గ స్పెషల్ అఫీసర్ రాజ్‌కుమార్ వివిధ శాఖల అధికారులకు సూచించారు. బుధవారం అనుముల మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో నియోజక వర్గం లోని అన్ని శాఖల ముఖ్య అధికారులచే సమావేశం నిర్వహించి అవిర్భావ దినోత్సవ నిర్వాహాణపై సమీక్షించారు. 2వ తేదీన అన్ని కార్యాలయాల్లో పతాక అవిష్కరణతో అవిర్భావ దినోత్సవ ఉత్సవాలు ప్రారంభమవుతూయని ఈఉత్సవాలు 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఏ కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు అప్పగించిన బాధ్యతలను అయా శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతగా వ్యవహారించి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమలో దలిత బంధు ఏడీ శ్రీనివాస్, వెంకట్‌రవీందర్, టి.నాగయ్య, తహసీల్దార్‌లు మంగా, పాండునాయక్, సైదులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారులను జాబితాలో చేర్చాలి

<u>కోరుట్ల, ప్రభాతవార్త</u>




చేతి వృత్తిదారులకు చేయూతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం రజక, నాయిబ్రాహ్మణ, కుమ్మరి, కమ్మరి, విశ్వబ్రాహ్మణ చేతి వృత్తిదారులకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహకారం అందస్తుందని, కానీ వడ్డెర వృత్తిదారులను ఆ జాబితాలో స్థానం కల్పించకపోవడం ఎంత వరకు సమంజసమని వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ కుంచం శంకర్, కోకన్వీనర్ సాయిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సా ్వతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు దాటిపోయిన కానీ వడ్డెర వృత్తిదారుల జీవితాలు మాత్రం ఎక్కడ వేసి గొంగడి అన్న చందంగా మారిందన్నారు. సమాజంలో అభివృద్ధిలో తమదైన పాత్ర పోషించిన కానీ నేటికి వడ్డెర వృత్తిదారులను చిన్నచూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వృత్తిలో అనేక మంది వడ్డెర వృత్తిదారులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తమ జీవితాలను అర్ధాంగంగా రాయిపని, మట్టిపని, కంకరపని, కంప్రెసర్ వర్క్, చిన్న చిన్న కాంట్రాక్టర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వడ్డెర వృత్తి దారులను విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వడ్డెర వృత్తిదారులకు అన్ని చేతి వృత్తిదారులకు ఇస్తున్న ఆర్థిక సహకారం అందించాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓకు వినతిపత్రం అంజదేశారు. ఈకార్యక్రమంలో వడ్డెర కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

## ఎల్లమ్మ తల్లి ప్రతిష్ట కార్యక్రమానికి మంత్రి భార్య స్నేహలత హాజరు

<u>ఎండపల్లి,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో చివరి రోజు బుధవారం నాడు మంత్రి సతీమణి స్నేహలత హాజరయ్యి మొక్కులు చెల్లించారు.కొండాపూర్ గ్రామ ప్రజలు ఎల్లమ్మ తల్లి చల్లని కరుణా కటాక్షంతో అందరు సుభిక్షంగా ఉండాలని ఎల్ఎం కొప్పుల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్పర్సన్ కొప్పుల స్నేహలత ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రేణుక ఎల్లమ్మ తల్లికి డాక్టర్ గురువారెడ్డి సతీమణి శిరీష వస్త్రాలు సమర్పణ

<u>ఎండపల్లి,ప్రభాతవార్త :</u>



ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మింపజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టకు ప్రముఖ వైద్యులు డాక్టర్ డి.గురువారెడ్డి సతీమణి డి.శిరీష మేడం హాజరై వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్రెడ్డి,గౌడ సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వీణవంక గ్రామశాఖ అధ్యక్షునిగా మహేష్

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>



వీణవంక మండల భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షునిగా తాళ్ళపల్లి మహేష్ ను బుధవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆదేశానుసారం ఆయన నివాసంలో గ్రామ సర్పంచ్ నీల కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేతలంతా సమావేశమై ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ఎన్నికైన మహేష్ గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని వివరించారు. నా ఎన్నికకు కృషి చేసిన విప్ పాడి కౌశిక్ రెడ్డి, సర్పంచ్, ఉప సర్పంచ్ భానుచందర్, వార్డు సభ్యులు, గ్రామ నేతలందరికి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎండపల్లి లక్ష్మి దుర్గ గుడికి పిఎస్ఆర్ రెండు లక్షల విరాళం

<u>ఎండపల్లి,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మాదిగ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న లక్ష్మి దుర్గ దేవాలయంనకు బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,పొనుగోటి శ్రీనివాసరావు,రాజారాంపల్లి గ్రామంలో రెండు లక్షల రూపాయల విరాళం ఆ సంఘ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎండపల్లి మండల నాయకులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.1 లక్ష ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</u>



జగిత్యాల పట్టణ 39వ వార్డుకి చెందిన ఎస్ లావణ్య అనారోగ్యంతో,శస్త్ర చికిత్స చేసుకోలేని స్థితిలో ఆర్థిక ఇబ్బందు లతో బాధపడుతూ ఉండగా స్థానిక కౌన్సిలర్ సమిండ్ల వాణి శ్రీనివాస్ విష యాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకు రాగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిమ్స్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం రూ.1 లక్ష ఎల్వోసి అందించారు.ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే లావణ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ పట్నాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

<u>జగిత్యాల,ప్రభాతవార్త :</u>



జగిత్యాల రూరల్ మండల హైదర్పల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ పట్నాలు, బోనాల జాతర మహోత్సవం కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్గౌడ్.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రెడ్డిరత్న రవి,ఉప సర్పంచ్లు గంగాధర్, గంగరెడ్డి, గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి విశ్వబ్రాహణ సంఘానికి ఎంపిటిసి రూ.50 వేల విరాళం

<u>ఎండపల్లి,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం విశ్వబ్రాహ్మణ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు భూమి కొనుగోలు గాను స్థానిక ఎంపిటిసి సభ్యుడు మహ్మద్ బషీర్ బుధవారం సంఘ సభ్యులకు రూ.50 వేలు విరాళంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల కేంద్ర,పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం పాలక మండలం,సభ్యులు పాల్గొన్నారు.కుల సంఘాల భవనాలకు ఆర్థిక సహాయం అందించినందుకు ఎంపిటిసి బషీర్కు విశ్వకర్మలు అభినందించారు.

## ఉరి వేసుకొని యువతి మృతి

<u>గొల్లపల్లి,ప్రభాతవార్త :</u>



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన గుండు కావ్య(20) సంవత్స రాలు గత సంవత్సరం నుండి ఆరోగ్యం బాగాలేకపోవడం వల్ల, జగిత్యాలలోని వివిధ హాస్పిటల్ లలో చూపించినా నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెంది,ఈ నెల 30వ తారీఖు రాత్రి 7 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో దూలానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఆమె తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని గొల్లపల్లి ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## 14 ఏళ్ళ లోపు బాలికలకు రక్తహీనత పరీక్షలు

<u>మల్యాల, ప్రభాత వార్త:</u>



మల్యాల మండలం తాటిపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిధీ గ్రామాలలోని 14 ఏళ్ళ లోపు వయసు గల బాలికలకు బుధవారం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మౌనిక ఆధ్వర్యంలో రక్తహీనత పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలలో రక్తహీనత వల్ల అనారోగ్య సమస్యలు దూరమవుతాయని, ఇందుకై వారిలో హిమోగ్లోబిన్ పర్సంటేజ్ ని గుర్తించి వారికి సరైన పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంతేకాకుండా హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న బాలికలను గుర్తించి వారికి ఐరన్ మందులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఈ దేవసింగ్, నాగలక్ష్మి తో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త

# ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుంది

## బిఆర్ఎస్ బిజెపి మధ్య క్విడ్ ప్రోకో.... కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అన్నిరంగా లలో మోసపోతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మాస్టర్ ప్లాన్ ఉప సంహరణను స్వాగతిస్తున్నామని అన్నారు. న్యాయస్థానంలోని వివాదాలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఏం చర్యలు చేపట్టారో శ్వేతపత్రం ప్రకటించాలని అన్నారు. నాలుగున్నరేళ్లుగా యావర్‌రోడ్డు విస్తరణకు ఎందుకు చొరవ చూపడం లేదు.1989లో జీవో 149 ప్రకారం జారీ చేసిన మాస్టర్ ప్లాన్‌లో స్పష్టత లోపించడంతో అనుమతులు పొందడంలో ఇబ్బందుల దృశ్య ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవ తీసుకొని కర్త కర్మ క్రియగా జగిత్యాల మాస్టర్ ప్లాన్ రూపొందించారు.రోడ్డు వెడల్పు తగ్గించడం పెంచడం భవిష్యత్తు అవసరాల దృశ్య పట్టణ విస్తరణ పెంపు పరిధికోసం మాస్టర్ ప్లాన్ ఉత్తర్వులు జారీ చేయించారు.డిసెంబర్ 15,2022లో జీవో నెంబర్ 238 ప్రకారం జారీ చేసిన మాస్టర్ ప్లాన్‌తో ప్రభావిత గ్రామాల ప్రజలు ఆందోళన చెందారు.రిక్రియేషన్ జోన్ ఇండస్ట్రీయల్ జోన్ పబ్లిక్ జోన్ సెమీ పబ్లిక్ జోన్ ఏర్పాట్లతో ఇతర వినియోగాలపై నిషేదం విధించడంతో నిర్మాణాలు చేపట్టే అవకాశం లేక



ప్రభావిత గ్రామాల ప్రజలు ఆందోళనకు గురై రాజకీయాలకు అతీతంగా ఉద్యమించారు. మాస్టర్‌ప్లాన్ రూపకల్పనతో కర్త కర్మ క్రియగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముందు వరుసలో ఉండి అధికారుల నిర్లక్ష్యం పొరపాటు అనడం ఆశ్చర్యకరం అని అన్నారు.మాస్టర్ ప్లాన్ జీవో ఉపసంహరణను స్వాగతిస్తున్నామని జీవన్‌రెడ్డి అన్నారు. జీవో ఉప సంహరణ తాత్కాలిక ఉపశమనమే భవిష్యత్తులో సమీక్ష చేస్తామని జీవోలో పేర్కొన్నారని స్పష్టం చేశారు.మాస్టర్ ప్లాన్ ఉపసంహరణ కోసం మే 8న ప్రభుత్వానికి విన్నవించి,మే 28న మాస్టర్‌ప్లాన్ ఉపసంహరణ జీవో జారీ చేయించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్‌రోడ్డు విస్తరణకు జూన్ 14,2021న ఉత్తర్వులు జారీ చేసిన నేటికి విస్తరణ పనులు చేపట్టడం లేదని ప్రశ్నించారు.2018 ఎన్నికల్లో రోడ్డు విస్తరణ ప్రధాన అంశంగా చర్చకు లేవనెత్తారు.నాలుగున్నర ఏళ్లు గడుస్తున్న విస్తరణ చేయడం లేదని అన్నారు.యావర్‌రోడ్డు విస్తరణ పనులు ఎందుకు దాటవేస్తున్నారని రోడ్డు విస్తరణలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్‌ను ప్రశ్నించారు. సిరిసిల్ల ,కరీంనగర్,హైదరాబాద్ వంటి ప్రాంతాలలో సైతం రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్న జగిత్యాలలో మాత్రం ఎందుకు చేయడం లేదని అన్నారు.కాంగ్రెస్ పాలనలో యావర్‌రోడ్డును 40 ఫీట్ల నుండి 60 ఫీట్ల వరకు ఎటువంటి పరిహారం చెల్లించకుండా రోడ్డు విస్తరణ చేపట్టామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గుర్తు చేశారు. నాలుగున్నర ఏండ్లు గడుస్తున్న యావర్‌రోడ్డు విస్తరణకు ఎందుకు చొరవ తీసుకోలేదని నిలదీశారు.కోర్టు వివాదం పరిష్కారానికి ఏం చర్యలు చేపట్టారో చెప్పారన్నారు. సిఎం కెసిఆర్ ఎక్కడికి వెళితే అక్కడ వరాలు ప్రకటిస్తున్నారు కదా జగిత్యాల వచ్చినప్పుడు యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ.100 కోట్లు ప్రకటన చేపిస్తే పరిష్కారం అయ్యేది కదా అని అన్నారు.బిజెపి టిఆర్ఎస్ మధ్య గతంలో ఉన్న మైత్రి బంధం కొనసాగు తోందని వీరు ఇరువురి మధ్య అంతర్గత ఒప్పందం ఉందని బిజెపి నాయకులే అంటున్నారన్నారు.లిక్కర్ స్కాంలో కవిత పాత్ర ఆధారాలతో వెలుగు చూస్తున్నా సిబిఐ మెతక ధోరణి బిజెపి బిఆర్ఎస్ మైత్రికి నిదర్శనం అన్నారు. ర్యాలీ నిర్వహించి తెలంగాణ ప్రధాత సోనియాగాంధీకి గ్రామ గ్రామాన క్షీరాభిషేకం నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రతి గ్రామంలో సోనియా గాంధీ క్షీరాభిషేకం నిర్వహించనున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య,పిసిసి ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ చాంద్‌పాషా,పుప్పాల అశోక్,చందా రాధా కిషన్,లక్ష్మణరావు,మామిడిపల్లి మహిపాల్,లైసెట్టి విజయ్ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో యువతకు కిట్ల పంపిణీ

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ యువతకు హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆదేశానుసారం బుధవారం అదే గ్రామానికి చెందిన బిజెపి నేత ఉడుత కుమార్ తన స్వంత ఖర్చులతో 10 మందికి క్రికెట్ కిట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రఘు, రాజ్ కుమార్, అంజి, సిద్ది రాజు, మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేసవి నృత్య శిబిరం ముగింపు వేడుకలు

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*



పట్టణంలోని ఎస్ఆర్ఎస్పి కళ్యాణ మండపంలో మెట్‌పల్లి నటరాజ నృత్య కళానిలయం ఆధ్వర్యంలో వేసవి నృత్య శిక్షణ శిబిరం ముగింపు వేడుకలను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్సైజ్ సిఐ ఎం రాధ హాజరై బహుమతులు ప్రదానంచేశారు. ఈమేరకు ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థిని విద్యార్థులు నృత్య శిక్షణ పొంది విభిన్న రితిలో భక్తి మాయ శిక్షణలో నటరాజ నృత్య శిక్షణలో అఖండ నృత్య శిక్షణ పొంది ముగింపు శిక్షణ వేడుకలను చూడటానికి వచ్చిన ప్రేక్షకులకు, తల్లిదండ్రులను, నేర్పిన గురువులను మైమరిపించాలని కోరారు. ఈ వేసవి సెలవుల్లో తన కూతురు కూడా ఉందని ఈరోజు జరిగిన నృత్య కార్యక్రమాల్లో తన కూతురు చేయడము దానికి ముఖ్య అతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు, కళాకారులు పచ్చిమట్ల భూపతిగౌడ్‌ను విద్యార్థిన విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానం చేశారు.

## నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మల్లాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అద్వైత పాలిక్లినిక్ హాస్పిటల్, అద్వైత ఫార్మసిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ముందుకు వచ్చిన వైద్య బృందానికి,మేనేజింగ్ డైరెక్టర్ బొడ్డు రాజేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ రవీంధర్, ఎంపిడిఒ రాజశ్రీనివాస్, ఎంపిటిసిలు ఆకుతోట రాజేష్, మరిపెల్లి సత్తమ్మ, నాయకులు తోటశ్రీను, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మైదాసు శ్రీనివాస్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ఏనుగు రాజరెడ్డి, అచ్చ చిన్నరాజం, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన జాగృతి యూత్ జిల్లా అధ్యక్షుడు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



భారత జాగృతి అధ్యక్షురాలు, నిజామబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితని నిజామాబాద్ లోని ఆమె నివాసంలో జాగృతి జిల్లా యూత్ అధ్యక్షుడు గణవేని మల్లేష్ యాదవ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు జిల్లాలో జాగృతి చేస్తున్న కార్యక్రమాల గురించి కవితకు వివరించారు. ఈమేరకు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను, ప్రజలకు చేరేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా కో కన్వీనర్ తుమ్మ గంగాధర్, నియోజకవర్గ యూత్ కన్వీనర్ పోతారపు రమేష్, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ విధులకు అటంకం కల్గించిన వ్యక్తులపై కేసు నమోదు

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*

హెడ్ కానిస్టేబుల్ విధులకు అటంకం కల్గించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని పాతదాంరాజ్‌పల్లి గ్రామంలో బుధవారం జరిగింది. వివరాళ్ళోకి వెళితే..మంగళవారం రాత్రి పాతదాంరాజ్ పల్లి గ్రామం నుండి 100 డయల్‌కు ఫోన్ రాగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరా రాజుగ్రామానికి వెళ్ళాడు. కాగా గ్రామానికి చెందిన కొంత మంది ఆరుబయట ఉండడంతో ఇంట్లోకి వెళ్ళాలని హెడ్ కానిస్టేబుల్ అక్కడ ఉన్న వారికి సూచించగా వారు పోలీసులు వద్దనున్న కార్, ట్యాబ్‌ను చిన్నారెడ్డి లాక్కొని పగలగొట్టాడు. ఇతనితో పాటు అక్కడున్న బెజ్జారపు నరేష్, ఎనుగందుల నరేష్, కలికోట గంగాధర్ అను కొంతమంది వ్యక్తులు పోలీసుల విధులకు అటంకం కలిగించారు. కాగా పోలీసుల విధులకు అటంకం కల్గించిన 9 మంది వ్యక్తులపై ఎఎస్సై ఈ.లక్ష్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో త్రయాత్నిక ఏకకుండాత్మక వార్షిక చతుర్థ వార్షిక మహోత్సవంను పురస్కరించుకుని బుధవారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో పురోహితులు ప్రత్యేక పూజలు, నిత్య హోమం నిర్వహించారు. అనంతరం పురోహితులు వేదమంత్రోచ్చరణల మధ్య డప్పు వాయిద్యాలతో శ్రీ వెంకటేశ్వర స్వామి, పద్మావతిల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. కాగా నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు, ఆలయ కమిటి చైర్మెన్ మహాజన్ నర్సింలు దంపతులు శ్రీనివాసుని కళ్యాణానికి ఇరుపెద్దలుగా వ్యవహరించి కళ్యాణం వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మంచాల రవీందర్, దొంతుల రాజ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

## పాత్రికేయుని రక్తదానం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని సాహితీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డిచ్‌పల్లికి చెందిన హారిక అనే గర్భిణీ స్త్రీ అత్యవసరంగా బీ-పాజిటివ్ రక్తం అవసరమైంది. ఈ విషయాన్ని రోగి బంధువులు కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగ రాజును సంప్రదించగా, విషయం తెలిసిన పాత్రికేయుడు సలావొద్దీన్ రక్త దానం చేసి ఆదుకున్నాడు. సలావొద్దీన్ ఇప్పటి వరకు 5సార్లు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు అభినందించారు.

# శతాబ్దకాలం కన్నా దశాబ్దకాలంలోనే తెలంగాణ అభివృద్ధి

**- కెసిఆర్ ప్రధాని కావాలని సుదర్శన నరసింహాయాగం**

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి**

మంథని - ప్రభాతవార్త



శతాబ్దకాలంలో జరగని అభివృద్ధి తెలంగాణలో కేవలం దశాబ్దకాలంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేసి చూపించాడని తెలంగానణలో దశాబ్దివేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమనాయకునిగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ముఖ్యమంత్రిగా దశాబ్దకాలంలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాడని ప్రపంచానికే తలమానికంగా నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార తెలంగాణ రాష్ట్రాన్ని సస శ్యామలం చేశాడన్నారు. తెలంగాణ రాష్ట్రం సాదనంలో ప్రధానంగా నీళ్ళ,నిధులు, నియామాకాలపైన ఉద్యమం సాగగా తెలంగాణ సాధించుకున్న తరువాత కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ దా ్వర సాగునీటి సమస్య తీరిందని, మిగులు రాష్ట్రం కావటంలో నిధులు సమస్య లేకుండా పోయిందన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లద్వార నియామాకాల ప్రక్రియ మొదలైందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర ప్రజల కోసం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వీటిలో రైతు బందు, రైతు భీమా లాంటివి ఉన్నాయన్నారు. అదేవిదంగా ముఖ్యమంత్రి కెసిఆర్ నిండునూరేళ్ళ ఆయురారోగ్యములతో ఉండాలని కోరుతూ భారతదేశ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తు జూన్ 2న కాటారంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సుదర్శన నరసింభాయాగం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ యాగానికి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హజరుకావాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జూన్ 2నుండి 22వరకు ఘనంగా నిర్వహించుకోవాలని వీటిలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేవిధంగా బిఆర్ఎస్ కార్యకర్తలు క్షేత్రస్తాయిలో పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్ పరీక్షలకు హజరవుతున్న అభ్యర్థుల కోసం జూన్ 25న మంథని నియోజకవర్గ కేంద్రంలో 40సంవత్సరాల అనుభవం ఉన్న అధ్యాపకులతో మోడల్ పేపర్లను తయారు చేయించి వారికి మోడల్‌టెస్టు పరీక్షను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొని గ్రూపు పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు తమ టాలెంట్‌ను పరీక్షించుకోవచ్చునని ఈ టాలెంట్ పరీక్షల్లో పాల్గొనే అభ్యర్థులు తమ పేర్లను ముందుకు నామోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, డిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ దబ్బెట రాజేశ్, కాటారం మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు డోలి ఆర్జయ్య, మంథని చిరంజీవి, అనుమాల రమేశ్, గోగుల రాజేశ్, పులి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రుణాల చెక్కులు పంపిణీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు రైతులకు మంజూరైన దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి రూ.23లక్షల చెక్కులను బుధవారం సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పంపిణీ చేశారు. సింగిల్‌విండో కారా ్యలయంలో జరిగిన కార్యక్రమంలో మంథనికి చెందిన శెట్టి సతీష్‌కు బోర్‌వెల్, పైప్‌లైన్, సబ్‌మర్సిబుల్ పంపుసెట్‌కు రూ.5లక్షలు, సిరిపురం గ్రామానికి చెందిన నలవెల్లి శ్రీనివాస్‌కు రూ.6లక్షలు, గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన దాసరి రమాదేవికి రూ.3లక్షలు, చిన్నఓదాల గ్రామానికి చెందిన నాగుల సమ్మయ్యకు రూ.5లక్షలు, మోతుకు కుమారస్వామికి రూ.4లక్షల విలువగల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాద్యక్షుడు బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవ ర్యాలి

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందకుంట గ్రామంలో ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవ ర్యాలిని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ పొగాకు, గుట్కా, తంబాకు, బీడీ, సిగరేట్లు వాడటం వలన వచ్చే క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు మొదలగు వ్యాధుల గురించి ప్రజలకు వివరిస్తూ 'మనకు ఆహారం కావాలి - పొగాకు కాదు', 'పొగాకు వాడొద్దు - క్యాన్సర్‌కు గురి కావద్దు', 'బహిరంగ ప్రదేశాలలో - పొగత్రాగడం నేరం', 'ధూమపానం - ఆరోగ్యానికి హానికరం' వంటి నినాదాలతో ఇల్లందకుంట గ్రామంలో వైద్య సిబ్బంది ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, ల్యాబ్‌టెక్నీషియన్ సంజీవ్‌కుమార్, ఫార్మసిస్ట్ రాజు, ఎఎన్ఎం రజిత, ఆశాలు మమత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాజంలో డ్రైవర్ల పాత్ర చాలా గొప్పది

**- డ్రైవర్లకు ఇన్సురెన్సుబాండ్లు అందించిన సునీల్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త




సమాజంలో డ్రైవర్ల పాత్ర చాలా గొప్పదని నిత్యం అనేక మందిప్రజల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వారిని గమ్య స్థానాలకు చేర్చుతారని అలాంటి వారి జీవితాలకు భద్రత అవసర మని బిజెపి రా ష్ట్రనాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని శ్రీమహాలక్ష్మి గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంథని ప్రాంతంలోని వివిధ డ్రైవర్లకు చందుపట్ల అనసూయమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచితంగా ప్రమాదభీమాతో పాటు ఐడెంటీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో డ్రైవర్ పాత్ర చాలా గొప్పదని ఎన్నో కష్టాలు పడుతూ జీవితాలను సాగిస్తున్నారని డ్రైవర్లకు తనవంతుగా ప్రమాదభీమాను అందించటం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఎవరైన ప్రమాదభీమా చేయించుకోలేని వారు ఉంటే తమ కార్యాలయంలోని సిబ్బందిని కలిసి వివరాలు అందించాలన్నారు. డ్రైవర్ల కష్టసుఖాల్లో పాలుపంచుకోవటం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. గత 12 సంవత్సరాల నుండి మంథని ప్రాంతంలో మార్పుకోసం ప్రజలు చూస్తున్నారని గత పాలకుల ఆసమర్థతతో ఈప్రాంతం ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. నియోజకవర్గం ప్రజలు ఒకసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కలి ్పస్తే అట్టడుగు వర్గాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. గతపాలకులు మంథని ప్రాంతానికి ఒక మంచి ఆసుపత్రి, పరిశ్రమను తీసుకరాలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఊపి జిల్లా అధ్యక్షుడు కీసరి సదయ్య, ఉపాధ్యక్షుడు గుర్రాల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి నరేశ్, జిల్లా ఇంఛార్జీ గుండవేన స్వామి, మండల అధ్యక్షుడు బందెల శ్రీనివాస్, కుమార్, రవీందర్, రేపాక శంకర్, బి.సాగర్, బూడిద గట్టయ్య, రాం శ్రీనివాస్, బూడిద జైపాల్, కోరబోయిన మల్లిక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాలలో పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని మండల తహసీల్దార్ టి.మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌరహక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలసి సోదరభావంతో జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకమండలి సభ్యులు, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు, వీఆర్ఏలు, ఆశ వర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్‌ను కలిసిన ఎంపిటిసి బైరినేని రాము

తంగళపల్లి, ప్రభాతవార్త :



రాష్ట్ర సివిల్ సప్లయ్ చైర్మన్ రవీందర్‌సింగ్‌ను చిన్నలింగాపూర్ ఎంపిటిసి బైరినేని రాము బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే జిల్లా సివిల్ సప్లయ్ అధికారులకు రవీందర్ సింగ్ ఫోన్‌చేసి సమస్యను త్వరగా పరిష్కరించాలని ఆదేశించిట్లు ఎంపిటిసి రాము తెలిపారు. మరో పది రోజుల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పూర్తి ధాన్యాన్ని రైస్‌మిల్లుకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు రవీందర్‌సింగ్ ఆదేశాలు జారీ చేశారని రాము తెలిపారు.

## మల్లన్న దర్శనానికి వెళ్తుండగా రోడ్డు ప్రమాదం

**- ఐదుగురికి గాయాలు**

తంగళపల్లి, ప్రభాతవార్త :



కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్తున్న సమయంలో తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామ శివారులోని అగ్రికల్చర్ కాలేజీ వద్ద లారీని టాటా ఏసీ వాహనం బుధవారం ఢీకొన్న ఘటనలో ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలపాలైన వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయాలైన వారంతా జగిత్యాల జిల్లా బల్వంతాపూర్ గ్రామానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు. వీరంతా కొమురవెల్లి మల్లన్న దర్శనానికి ఆటోలో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో 11 మంది ప్రయాణీకులు ఉన్నట్లు సమాచారం. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.

## సాధారణ సమావేశంలో 15 అంశాలను తీర్మానం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపల్ కార్యలయంలో మున్సిపల్ సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ అధ్వర్యంలో 15 అంశాలను తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మేడే సందర్భంగా మున్సిపల్ అవుట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రస్తుత వెతనం 1000 పెంచుతూ జివోను అమలు చేయడం జరుగుతుందని అన్నారు.42 లక్షల రగుడు ఫిల్టర్ బెడ్ నిర్వహణకు పరిపాలనమైన మంజూరి ఇవ్వడం జరిగిందన్నారు.జూన్ 19న తెలంగాణ హరితోత్సవం సందర్భంగా ప్రతి ఇంటింటికి మొక్కల పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి అన్సారి,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని గ్యాస్‌గోదాం ఎదురుగా ఉన్న వాటర్‌సర్వీస్ సెంటర్‌లో పనిచేసు ్తన్న యువకుడు బుధవారం ప్రమాదవ శాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి మండలంలోని చల్లపల్లి గ్రామానికి చెందిన శనిగరం కుమారస్వామి (20) వాటర్‌సర్వీస్ సెంటర్‌లో పనిచేస్తు హార్వేస్టర్‌ను కడుగుతుండగా ఆకస్మాత్తుగా విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ మంకాలమ్మ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ బీరప్ప కమరావతుల మాంకాలమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు మండలంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ బీరప్ప కుమరావతుల కళ్యాణం నాగవెల్లి పట్నాన్ని అంగరంగ వైభవంగా చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ బీరప్ప స్వామికి మొక్కలని చెల్లించుకున్నారు. బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావులు వేరువేరుగా హాజరై శ్రీ బీరప్ప స్వామికి ముక్కొల్లి చెల్లించుకున్నారు. దీని వెంట ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య, సర్పంచి గొల్లె కావేరి భూమేష్, ధూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ కొక్కిరాల మహేశ్వరరావు, నర్సెని సుధాకర్ రావు, చక్రధర్‌రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపిటిసి మారం కొమురయ్యలతో పాటు గొల్ల కురుమల సంఘం,



బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధికి అమడదూరంలో 30వ డివిజన్

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్‌లోని 30వ డివిజన్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గుడ్ మార్నింగ్ గోదావరిఖని కార్యక్రమంలో భాగంగా బుధవారం 30వ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్, హనుమాన్ నగర్ ప్రజలను ఆయన కలుసుకొని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రలు కొన్ని నెలలుగా ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య కాలువపై వంతెన నిర్మాణం జరగకపోవడాన్ని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా కూలిపోయిన వంతెనను ఆయన పరిశీలించి మాట్లాడారు. మల్లికార్జున్‌నగర్, హనుమాన్ నగర్ ప్రజలకు రాకపోకలకు అనువైన వంతెన కూలిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఏదైనా ప్రమాదాలు కూడా చోటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. దీనిపై కమీషనర్‌ను ఫోన్‌లో సంప్రదించగా, ఆ వంతెన



నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులను ప్రారంభిస్తామని తెలియజేసినట్లు ఆయన తెలిపారు. త్వరలో నిర్మాణం జరగకపోతే కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట నాయకులు బొంతల లచ్చన్న, వీరబోయిన రవి యాదవ్, సింహాచలం, అఖిలేష్ తదితరులున్నారు.

# ఇతరుల మనోభావాలు రెచ్చగొట్టేలా పోస్టులు చేస్తే కఠిన చర్యలు

**- డీఎస్పీ నాగేంద్రచారి**



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సామాజిక మాధ్యమాల్లో ఇతరుల మనోభావాలు రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేస్తే చర్యలు తప్పవని సిరిసిల్ల ఇంచార్జి డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. తంగళపల్లి మండల సమాచారం అనే వాట్సాప్ గ్రూపులో తన మొబైల్ నుండి ఇతరుల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టు పెట్టిన తంగళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన జోగినిపెల్లి రాజగోపాల్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి తన మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులు ఎవరూ నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే మెసేజ్‌ల నిజా నిజాలు తెలుసుకోకుండా ఇతర గ్రూపులలో ఫార్వార్డ్ చేసిన వ్యక్తిపై గ్రూప్ అడ్మిన్‌పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి**

**- టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ పిలుపు**




**జగిత్యాల,ప్రభాతవార్త :** జూన్ 3 నుండి 17 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే జయశంకర్ బడి బాటను స్వాగతిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుకోవడానికి ఉపాధ్యాయులు బడిబాటలో స్వచ్ఛంధంగా పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి తిరుకొవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులుగా తమవంతు కృషి చేస్తామని అయితే ఉపాధ్యాయుల కొరతను తీర్చి, మౌళిక సదుపాయాలు కల్పించి ప్రోత్సహించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. మన ఊరు మనబడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపచేసి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, పెండింగ్ బిల్లులన్నీ విడుదల చేయాలని, నెల మొదటి తేదినా వేతనాలు ఇవ్వాలని, బకాయి ఉన్న మూడు డిఎలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు జెఎసిగా ఏర్పడి ఐక్య ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

# సింగరేణి అధికారిక కార్యక్రమాల్లో అన్ని యూనియన్లకు సమాన్య ప్రాతినిధ్యం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలతో సహా మిగతా అధికారిక కార్యక్రమాలకు కేవలం గెలిచిన సంఘం టిబిజికెఎస్‌ను పిలవాలని యాజమాన్యం నిర్ణయించిన దాన్ని మిగతా అన్ని సంఘాలు ఐక్యంగా బుధవారం గోదావరిఖనిలో సమావేశమై తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలకు మిగతా కార్మిక సంఘాలను యాజమాన్యం పిలవకపోతే ఆ కార్యక్రమంలో ఆందోళన చేపడుతామని తీర్మాణించిన నేపథ్యంలో స్పందించినట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు మందా నర్సింహా రావు తెలిపారు. డైరెక్టర్ (పా) బలరాం నాయక్ మిగతా అన్ని యూనియన్లకు ఫోన్ల ద్వారా సమాచారం ఇచ్చి, ఈ దశాబ్ధి ఉత్సవాలలో అన్ని సంఘాలను అధికారికంగా పిలుస్తామని తెలియజేయడం జరిగిందని, ఇందుకు కార్మిక సంఘాలు ఇచ్చిన నిరసన పిలుపును వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. అన్ని ఏరియాలలోని ఫిట్ డిపార్ట్మెంట్‌లలో జరిగే ఉత్సవాలలో అన్ని యూనియన్ల కార్యకర్తలు పాల్గొని శతాబ్ధి ఉత్సవాలలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఇది కార్మికుల, యూనియన్ల ఐక్యతతో సాధించుకున్న విజయంగా ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇండ్ల నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇండ్ల నిర్మాణానికి 5లక్షల ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి నియోజక వర్గంలోని సబితం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి కమిటీలను ఎన్నుకున్నారు. ప్రధాన కమిటీ అధ్యక్షులు కీర్తి హరీష్, ఉపాధ్యక్షులుగా సుద్దాల సతీష్, ప్రధాన కార్యదర్శి మాదాసు రాజయ్యను ఎన్నుకోగా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా అర్ని అన్వేష్, మహిళా కమిటి అధ్యక్షురాలుగా చంద అరుణ, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలని, కష్టపడిన కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ చంద శంకర్, గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్, కల్లెపల్లి కిష్టయ్య, మాదాసి రాజయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలున్నారు.



# పదేళ్లైనా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వం


**- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** పదేళ్లైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కెసిఆర్ ప్రభుత్వం నెరవేర్చలేదని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన దశాబ్ధి ఉత్సవ ఆర్భాటాలు ఎవరికి ప్రయోజనాల కోసమని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజల సొమ్మును వారి సొంత ప్రయోజనాల కోసం విచ్చలవిడిగా ఖర్చు చేస్తుందని, ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే ప్రజల సమస్యలను గాలికి వదిలీ దశాబ్ధి ఉత్సవాలు జరపడం సిగ్గు చేటని అన్నారు. జూన్ 2న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపనై జరిగే నిరసన సభను ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఐ.క్రిష్ణ, ఈ.నరేష్, ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, నాయకులు కె.మల్లేష్, ఎం.దుర్గయ్య, మేరుగు చంద్రయ్య, బి.బుచ్చయ్య, కె.మొగిలి తదితరులున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకుడు

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో బుధవారం జరిగిన సహస్ర సురేందర్‌ల వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఓడేడు గ్రామంలో రిపోర్టర్ పొలం చిరంజీవి స్వాతి కుమార్తె నూతన వస్త్ర అలంకరణలో పాల్గొనిచిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట మండల బిజెపి ఇన్‌ఛార్జి బిరుదు గట్టయ్య, సీనియర్ నాయకులు మూగ మల్లేష్, కోరబోయిన మల్లిక్, కురుమ శేఖర్, గుడిసె వంశీ తదితరులున్నారు.



# పదవీ విరమణ పొందిన ఇద్దరు జనరల్ మజ్దూర్‌లు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో సుదీర్ఘ కాలం సేవలందించిన జనరల్ మజ్దూర్‌లు సుంకరి శంకరమ్మ, ఇండ్ల శంకరమ్మలు బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయంలో జిఎం చింతల శ్రీనివాస్ వారికి పూలమాలలు వేసి, శాలువా కప్పి, జ్ఞాపికలను అందజేసి సన్మానించి, వారి సేవలను కొనియాడారు. వారి శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిఎంఓఐఎ ప్రతినిధి శ్రావణ్ కుమార్, టిబిజికెఎస్ ప్రతినిధి ప్రవీణ్ కుమార్, అధికారులు లక్ష్మినారాయణ, లా ఆఫీసర్ ఆఫ్రీన్, మెనేజర్ రాజేష్, బంగారు సారంగపాణి, ఇతర అధికారులు ఆంజనేయులున్నారు.

# ప్రతి వార్డులో త్రిపుల్ అర్ ప్రారంభం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** మున్సిపల్ అధ్వర్యంలో మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ కార్యక్రమ ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ప్రారంభించారు. బుధవారం అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రతి వార్డులో త్రిపుల్ ఆర్ సెంటర్ ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. త్రిపుల్ ఆర్ సెంటర్‌లలో రెడ్యూస్, రియ్యూజ్, రీసైకిల్ మనుకు అనవసరమైన వస్తువులు బట్టలు, షూ, ప్లాస్టిక్ వస్తువులను ట్రిపుల్ అర్ సెంటర్ వాళ్లకి ఎవరైన తీసుకెళ్లవచ్చని తెలిపారు. సేకరించిన వస్తువులను రీసైక్లింగ్ కోసం తరలించబడుతుంది అన్నారు. అందులో భాగంగా మేరీ లైప్ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గృహ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, న్యూఢిల్లీ భారత ప్రభుత్వం వారు మేరీ లైప్ మేరీ స్వచ్ఛ షహర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం



జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మిక వర్గం సిఎం కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలి

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చిన సందర్భంగా అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సింగరేణి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆవరణలో బుధవారం ఐఎన్‌టియుసి ఆర్జీ 1 ఉపాధ్యక్షులు సదానందం అధ్యక్షతన ఫిట్ కార్యదర్శి చారి ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాకు సిఎం కెసిఆర్ వచ్చినప్పుడు కొత్త బొగ్గు గనులను తెచ్చి 10వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని, 10వేల నూతన క్వార్టర్లు నిర్మిస్తామని, మారు పేర్ల మార్పు చేస్తామని దొంగ హామీలు ఇచ్చారని, వాటిని అమలు చేయకపోగా ఉన్న ఉద్యోగాలు పోయేలా సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రరదేశ వ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఉన్న బొగ్గు గని కార్మికులకు వేతన సవరణలో కార్మికుల ప్రయోజనాలను కాపాడి మెరుగైన వేతన సవరణ జరిగేలా చూడాటంలో జాతీయ కార్మిక సంఘం



ఐఎన్‌టియుసి చురుకైన పాత్ర పోషించిందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వికాస్ కుమార్ యాదవ్, కృష్ణ, సమ్మయ్య యాదవ్, సాగర్, జగన్మోహన్, శ్రీనివాస్, ఆంజనేయులు, చంద్ర రెడ్డి, తాళ్ల కుమార్, రమేష్, రాజయ్య తదితరులున్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి



**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** టిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ ఖిలాగడ్డ ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో హాజ్ యాత్రికులకు వాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని వాక్సినేషన్‌ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల అభివృద్ధికి బిఆర్ఎస్ కృషి చేస్తుందని అన్నారు. మైనార్టీ ఆడబిడ్డల పెళ్లికానుకగా షాది ముబారక్, జగిత్యాల పట్టణంలో రూ.1.40 కోట్లు మజీద్‌లకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. పట్టణంలో అన్ని దేవాలయాలకు సైతం నిధులు కేటాయించి అన్నికుల మతాల అబివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. వేల మంది బడుగు బలహీన వర్గాల మైనార్టీ విద్యార్థులు కోసం గురుకులాల ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య, వసతులు కల్పించి ఒక్కో విద్యార్థిపై రూ.1 లక్ష వరకు ఖర్చు చేస్తున్నామన్నారు. మైనార్టీ వార్డులలో రోడ్లు, డ్రైనేజి, భగీరథ పనులు దాదాపు పూర్తి అయ్యాయని అన్నారు. జగిత్యాల జనరల్ ఆసుపత్రిలో 33 విభాగాల్లో 42 మంది వైద్యులు నూతనంగా నియామకం అయిందని, 139 మంది వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, కరెంటు, పట్టణం, గ్రామాలలో ఇలా అన్నింటిలో తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఉర్దూ ఘర్‌ను రూ.20 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎంఎచ్‌వో శ్రీధర్, ముస్లీం కమిటీ అధ్యక్షులు యంఎ బారి, కో ఆప్షన్ రియాజ్ మామ, మాజీ ముస్లిం కమిటీ అధ్యక్షులు రియాజ్ ఖాన్, నాయకులు జమీల్, ముకీం, సోహెల్, అహమ్మద్, నవీద్, అదిల్ పటేల్, పట్టణ పార్టీ ఉప అధ్యాక్షులు దూమాల రాజ్‌కుమార్, ఖాలిద్‌ఖాన్, ఫిరోజ్, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేవీ ఉద్యోగాలకు తేజస్ డిఫెన్స్ విద్యార్థులు ఎంపిక

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** తేజస్ డిఫెన్స్ అకాడమీ నుండి 11 మంది విద్యార్థులు ఇండియాన్ నేవీలో అగ్నిపాత్ స్కీం ద్వారా ఎస్ఎస్ఆర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని సిహెచ్.సతీష్‌రావు బుధవారం తెలిపారు. వీరు ఏప్రిల్‌లో జరిగిన సెలక్షన్‌లో పాల్గొని ఈనెల 27న ప్రకటించిన ఫలితాలలో ఎంపిక కావడం జరిగిందని వీరు జూన్ 5న చీల్కా ట్రైనింగ్ సెంటర్‌లో రిపోర్ట్ చేయాల్సి ఉందని అన్నారు. అకాడమీ నుండి అర్మీ 941, నేవి 358, ఎయిర్ ఫోర్సు 136, కోస్ట్ గార్డ్ 44, ఎస్ఎస్‌సీ జీడీ 154, మొత్తం 1633 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని ఈ సందర్భంగా తెలిపారు. ఇంటర్‌తోపాటు ఐఐటి, నీట్, డిఫెన్స్ కోటింగ్‌కై, డిగ్రీ+డిఫెన్స్‌కై అడ్మిషన్లు జరుగుతన్నాయని తెలియజేశారు.




## తారకరామ ఆసుపత్రిలో
# అరుదైన శస్త్రచికిత్స

**- తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న వ్యక్తికి ఆపరేషన్ విజయవంతం**

**- వైద్యునికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**





**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్‌లో గల తారక రామారావు ఆసుపత్రిలో డాక్టర్ ఎమ్మెస్ లాప్రోస్కోపిక్ సర్జన్ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో అరుదైన శస్త్ర చికిత్స చేసి ఓ వ్యక్తి నిండు ప్రాణాన్ని కాపాడారు. డాక్టర నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌కు చెందిన శివరాత్రి మల్లేశం అనే వ్యక్తి గత కొంతకాలం నుండి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడు. గత పదిరోజుల క్రితం మల్లేశంకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఫలితం లేకపోవడంతో కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రిలో చేర్పించి ట్రీట్మెంట్ చేయించారు. అయినా కూడా ఫలితం లేకపోవడంతో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో తారక రామారావు ఆసుపత్రిలో మల్లేశంను చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు తీసుకువచ్చారు. పరీక్షలు నిర్వహించిన అనంతరం మల్లేశం సుపీరియర్ మిసెంట్రిక్ త్రొంబోసిస్ అనే వ్యాధి నిర్ధారణ అయినట్లు వైద్యులు తెలిపారు. జోజునో కోలిక్ అనస్ట మేషిమ్ అనే అరుదైన శస్త్ర చికిత్స ద్వారా సుమారు మూడు గంటలు కష్టపడి మల్లేశంకు ఆపరేషన్ విజయవంతం చేసినట్లు డాక్టర్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రోటీన్ సి, ప్రోటీన్ ఎస్ లోపంతో ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ఇది లక్షల్లో ఒకరికి సోకుతుందన్నారు. ఈ వ్యాధి వలన కడుపులో పేగులు నల్లబడడం, పక్షవాతం, గుండె జబ్బులు రావడం జరుగుతుందని తెలిపారు. ఈ వ్యాధిని గుర్తించి వెంటనే చికిత్స చేస్తే మనిషి ప్రాణాలు ప్రమాదం ఉండదని ఆయన వెల్లడించారు. అనంతరం మల్లేశం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగినా వ్యాధి నయం కాలేదని, సిరిసిల్ల తారక రామారావు ఆసుపత్రిలో డాక్టర్ నరేష్ చేసిన ఆపరేషన్ విజయవంతమైందని ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాదులాంటి కార్పోరేట్ ఆసుపత్రిల ఆరేడు లక్షలు ఖర్చు అయ్యేదని, ఇక్కడ సుమారు 70 నుండి 80 వేల రూపాయల ఖర్చుతో డాక్టర్ నరేష్ ఆపరేషన్ విజయవంతం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. అరుదైన శస్త్ర చికిత్స చేసి మల్లేశం ప్రాణాలు కాపాడిన డాక్టర్ నరేష్‌కు పేషెంట్ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## పొగాకు వాడకంతో
# క్యాన్సర్ బారినపడే ప్రమాదం

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** అంతర్జాతీయ వాడకంతో ప్రజలు వివిధ రకాల రోగాలతో పాటు క్యాన్సర్ బారినపడే ప్రమాదముందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హెచ్చరించారు. జగిత్యాలకు చెందిన సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం రూపొందించిన అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం కరపత్రాలను స్థానిక శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ పొగాకుతో పాటు పొగాకుతో తయారు చేయబడిన వస్తువులు వాడడం వలన అనేకమైన ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, లాంటి అనేక రోగాలకు ప్రజానీకం బలవుతున్నారని, దీన్ని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లక్షలాది మంది అకాల మరణాలకు ఈ పొగాకు అలవాటే మూల కారణమని స్కాట్లాండ్కు చెందిన ధూమపాన నిర్మూలన సంస్థ మెడికల్ డైరెక్టర్ కొన్ని ఏళ్ల క్రితమే తేల్చి చెప్పారని, పొగాకును నియంత్రించకుంటే, ఏటా కోటికి పైగా ప్రాణాలు గాల్లో కలుస్తాయని భారత్‌లోని ప్రజారోగ్య ఫౌండేషన్ కూడ సంస్థ హెచ్చరించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పొగతాగే వారిని గుండె జబ్బులు క్షయ, అందత్వం, వ్యంధత్వం, క్యాన్సర్, వంటి మహమ్మార్లు ముకుమ్మడిగా చుట్టుముడుతున్నాయని పరిశోధనలు తెలియజేస్తున్నాయని తవుటు రాంచంద్రం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.సుమన్ రావు, డాక్టర్ ధనుంజయ్, అశోక్‌రావు, పాశ్తేపు శంకర్, గట్ల చంద్రయ్య, నవదుర్గ సేవా సమితి సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# అగ్గిమల్ల ఎస్సీ కాలనీలో సిసిరోడ్ల పనులు ప్రారంభం

### మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు



**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామం ఎస్సీ కాలనీలో సిసిరోడ్ల పనులు గ్రామ సర్పంచ్ కొక్కు అంజి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. సిసిరోడ్ల పనులు ఉప్పులేటి లక్ష్మణ్ ఇంటి నుండి నల్లలబావి వరకు, శనిగారపు దుబ్బయ్య ఇంటి నుండి శనిగారపు రాజయ్య ఇంటి వరకు, మాజీ ఎంపిటిసి లింగయ్య ఇంటి నుండి చలిగంటి పోశయ్య ఇంటి వరకు నిర్మాణం పనులు జరుగనున్నాయని, దీని అంచనా విలువ రూ.15 లక్షలు ఉంటుందని సర్పంచ్ అంజి తెలిపారు. కాగా సిసిరోడ్ల నిర్మాణానికి కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అంబేద్కర్ సంఘ నాయకులు, కాలనీవాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కొత్త నారాయణ, కొక్కు సురేష్, వార్డు మెంబర్లు ఉప్పులేటి లక్ష్మణ్, రాచర్ల కిష్టయ్య, సట్ట ఎల్లయ్య, కొక్కు శంకరయ్య, గంగాధర గంగరాజం, మోకెన నల్లపోచయ్య, చిట్యాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు యువకుడు మృతి



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామానికి చెందిన నూనె గణేష్ అనే యువకుడు ఉదయం తన పొలంలో నారుమడి దున్నడానికి నీళ్ళు పెట్టబోయి ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుతో మృతి చెందాడు. పోత్కపల్లి ఎస్ఐ రామకృష్ణ కు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాంసాని పల్లి గ్రామంలో నూనె రాకేష్ (23) తండ్రి సదయ్య వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఉదయం తన పొలంలోని నారుమడి దున్నుటకు వెళ్ళి మోటార్ ఆన్ చేయగా నడవకపోవడంతో కరెంట్ స్టార్టర్‌లో ఫ్యూజ్ వైర్ సరి చేస్తుండగా ఫ్యూజ్ వైర్ ప్రమాదవశాత్తు చేతికి తలిగి కరెంటు షాక్‌తో అక్కడికక్కడే మరణించాడని, తన తల్లి మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బాడిని పోస్టుమార్టం గురించి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా గణేష్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఇప్పటికి కండ్ల ముందు కనబడిన కొడుకు మరణించడంతో తల్లి మంజుల వినిపిస్తున్న తీరు అందర్ని కలిచి వేసింది. కుమారుడు కరెంటు షాక్‌తో మృతి చెందడం తల్లి కన్నీరు మున్నీరుగా విలపించింది.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి-తల్లడిల్లిన రైతు

**రామగిరి-ప్రభాతవార్త**



రామగిరి మండలం భుధవారం పేట గ్రామ శివారులో ట్రాన్స్ఫర్మర్ కు తగిలి ఎద్దు మృతిచెందింది. మంథని మండలం సిద్దపల్లి గ్రామానికి చెందిన సిద్ద కుమార్ అనె రైతు కి చెందిన ఎద్దు భుధవారం పేట గ్రామ శివారులో మేతకోసం వెళ్ళి అక్కడే ఉన్నవటువంటి ట్రాన్స్ఫ్రర్మర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు సిద్ద కుమార్ తెలుపుతూ కన్నీటిపర్యాంతమయ్యాడు. ఎద్దు విలువ సుమారుగా 70,000 ఉంటుందని, మృతి చెంది ఉన్న తన ఎద్దును చూసి దిక్కుతోచని స్థితిలో ఉన్నానని కుమార్ వాపోయాడు.

## నిరుపేద పెళ్లికూతురికి బియ్యం వితరణ



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన పూరెల్ల తిరుపతమ్మ తిరుపతిల కూతురు రిషతకు పెళ్లి కుదరడంతో నిరుపేద కుటుంబం కావడంతో ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు 50 కిలోల బియ్యం, పెళ్లి చీరను అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

## ప్రభుత్వం పద్మశాలి సంఘాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

ప్రభుత్వం పద్మశాలి సంఘాల అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటును అందిస్తుందని ఎమ్మెల్సీ ఎల్.రమణ అన్నారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భక్త మార్కండేయ శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పూజల్లో ఎల్.రమణతో రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌కుమార్, జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణులు కలిసి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవలనే హైదరాబాదులోని కోకాపేటలో రెండున్నర ఎకరాల స్థలంలో పద్మశాలి ఆత్మీయ నిర్మాణానికి ఐదు కోట్లు మంజూరు చేసి మంత్రి హరీష్‌రావు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల కులాలకు ప్రాధాన్యత నిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఇటీవల ఎమ్మెల్యే రమణ తన నిధుల నుండి కాల్వశ్రీరాంపూర్ పద్మశాలి కమ్యూనిటీ హాల్‌కు 10 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు రమణకు, సర్పంచి ఆడేపు శ్రీదేవి రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూనెటి సంపత్‌యాదవ్, జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేర్గ యాదగిరి, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్, సంఘం మండల అధ్యక్షుడు సబ్బని రాజమల్లు, గోలి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని పుట్నూర్‌లో గత వారం రోజుల నుంచి జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలను సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించాలని వేడుకున్నారు. రామగుండం ప్రజలకు మరింత సేవ అందించే అవకాశాన్ని కల్పించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, సర్పంచ్ రావుల పున్నం శారద సాగర్, ఎంపిటిసి గంగాధర రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్యతోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లపల్లి విష్ణుతోపాటు గ్రామానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు ఎమ్మెల్యే చందర్‌ను సన్మానించారు.

## ఘనంగా ప్రపంచ పొగాకు నియంత్రణ దినోత్సవం




**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సహబజ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నియంత్రణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ... మాకు ఆహారం కావాలి... పొగాకు వద్దు... పొగాకు వాడడం వలన అనేక వ్యాధుల బారిన పడతారని పేర్కొన్నారు. మంచి ఆహారం తీసుకోవడం వలన అందరూ ఆరోగ్యంగా ఉంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సమ్మక్క, సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కొండ్ర కుటుంబసభ్యులను పరామర్శించిన

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి

**రామగిరి-ప్రభాతవార్త**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని టిఎస్ఎస్ కళాకారుడు, మాజీ సర్పంచ్ కొండ్ర వెంకన్న గౌడ్, జర్నలిస్ట్ కొండ్ర సుకుమార్ గౌడ్ తల్లి కొండ్ర రాజమ్మ ఇటీవల మృతి చెందగా భుధవారం రోజు వారి కుటుంభాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి. వారి మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలియజేశారు. భాధిత కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలన్నారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆరెల్ళి దేవక్క కొమురయ్య పాల్గొన్నారు.



# ధూమపానం ఆరోగ్యానికి హానికరం

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ధూమపానం ఆరోగ్యానికి హానీకరమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుంచి తెలుగు తల్లి కూడలి వరకు అక్కడ నుంచి తిరిగి ఎంసిహెచ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని 1989లో ప్రారంభించారని, పొగాకు ఉత్పత్తుల వాడకం మూలంగా క్యాన్సర్ భారీన పడే అవకాశం ఉందని, ధూమపానం ఆరోగ్యానికి హానీకరమని, పొగాకు ఉత్పత్తులను వాడి ఎక్కడ పడితే అక్కడ ఉమ్మివేయడం వలన పర్యావరణానికి ముప్పు అని ఆయన తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగడం చట్ట విరుద్ధమని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని పేర్కొన్నారు. అనంతరం పొగాకు ఉత్పత్తులను వాడబోమని ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పురుషోత్తం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేందర్ కుమార్, రాఘవాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లావణ్య, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి వెంకటేశ్వర్లు, ఎన్‌సిడి కో ఆర్డినేటర్ రాజేష్, ఐఆర్‌సిఎస్ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ భవన నిర్మాణంపై వివాదం

**- పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇరు వర్గాలు**
**- తహశీల్దార్ జోక్యంతో శాంతించిన రెండు వర్గాలు**

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బసంతనగర్‌లో కొత్తగా నిర్మించ తలపెట్టిన గ్రామ పంచాయతీ భవనం వివాదస్పందంగా మారింది. గతంలో ఉన్న భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించేందుకు సర్పంచ్ కట్టెకోల వేణుగోపాల్ రావు, పంచాయతీ పాలక వర్గం ఇటీవల తీర్మాణించింది. తీర్మాణం మేరకు బుధవారం జరిగిన పంచాయతీ భవన నిర్మాణ భూమి పూజకు సర్పంచ్‌తోపాటు పాలక వర్గం సభ్యులు, గ్రామానికి చెందిన అన్ని వర్గాల వారు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. పంచాయతీ రాజ్ ఎఇ శ్రీనివాస్ భవన నిర్మాణానికి సంబంధించి ముగ్గు పోసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దశలో ఈ స్థలం తనదంటూ గ్రామానికి చెందిన పాత లింగమూర్తి తన కుటుంబ సభ్యులతో సంఘటన స్థలానికి చేరుకొని భూమి పూజ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. సర్వే నెంబర్ 359లో పంచాయతీ భవనం నిర్మించాలని, కానీ ప్రస్తుతం సర్వే నెంబర్ 350లో పంచాయతీ భవనాన్ని నిర్మిస్తున్నారని, ఈ స్థలం తనదంటూ ఆయన అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో గ్రామస్థులకు, లింగమూర్తికి మధ్య ఘర్షణకు దారి తీసింది. గ్రామస్థులందరూ లింగమూర్తిని నిలదీశారు. సర్వే నెంబర్ 350 తన పట్టా భూమని, అక్కడ కాకుండా 359లో నిర్మించుకోవాలని ఆయన భీష్మించాడు. దీంతో మాటామాట పెరిగి పరిస్థితి ఒక దశలో చేయి దాటే స్థితికి చేరుకుంది. వేరే గ్రామానికి చెందిన కొంత మంది మహిళా సంఘాల నాయకురాల్లు ఈ దశలో లింగమూర్తికి మద్ధతుగా రావడంతో గ్రామస్థులు ఒక్కసారిగా మహిళలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంతో ఎలాంటి సంబంధం లేని మహిళలు గ్రామం విషయంలో తలదూర్చడం ఏమిటంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మహిళలు వెనకడుగు వేసి పక్కకు తప్పుకున్నారు. ఎంత సేపటికి పరిస్థితి కొలిక్కి రాకపోవడంతో బసంతనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గ్రామస్థుల వాధనలు, లింగమూర్తి వాధనలు విన్నారు. గ్రామస్థులంతా పంచాయతీ భవన నిర్మాణానికే మద్ధతు ప్రకటించడంతో లింగమూర్తి చేసేదేమీ లేక పెద్దపల్లికి వెళ్లి పోలీసులను ఆశ్రయించాడు. గ్రామస్థులంతా బసంతనగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బసంతనగర్ ఎస్‌ఐని ఆశ్రయించాడు. గ్రామ పంచాయతీ వివాదం అటు పెద్దపల్లి, ఇటు బసంతనగర్ పోలీసుల వద్దకు చేరడంతో గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సాయంత్రం వరకు కూడా పరిస్థితి నివురు గప్పిన నిప్పులాగా ఉండటంతో పాలకుర్తి తహశీల్దార్ జె.సునీత గ్రామ పంచాయతీ భవనం నిర్మిస్తున్న స్థలానికి చేరుకొని మరోసారి అందరి వాధనలు విని, రెండు రోజుల్లో సర్వే నెంబర్ 350, 359లో నిర్మించాలా అనేదానిపై తాను స్పష్టత ఇస్తానని, అంత వరకు ఎవరూ ఎలాంటి ఘర్షణలకు దిగవద్దని ఆమె సూచించడంతో పరిస్థితి సద్దుమనిగింది.

# కార్మిక సంఘాల ఐక్యతతోనే మెరుగైన వేతన ఒప్పందం

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల**

గోదావరిఖని, ప్రభాతవార్త.

జాతీయ కార్మిక సంఘాల ఐక్యతతోనే మెరుగైన 11వ వేతన ఒప్పందం జరిగిందని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 2వ గనిలో ఫిట్ కార్యదర్శి వంగల రాములు అధ్యక్షతన బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఐక్యత పోరాటం నినాదంతో ఆవిర్భవించేదే సిఐటియు అని అన్నారు. మే 30తో 53 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, కార్మిక రాజ్య స్థాపనే కోరుకునే సిఐటియు, కోల్ ఇండియా, సింగరేణి కార్మికుల హక్కుల, రక్షణ విషయంలో వేతన ఒప్పందాలలో ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ఒప్పందాన్ని అంగీకరించి సంతకం చేసిన నాయకులు సింగరేణి కార్మికుల్లో తప్పుడు ప్రచారం చేస్తూ దొంగే దొంగ అన్నట్లుగా వ్యవహరిస్తున్న నాయకత్వం పట్ల కార్మికులు అప్రమత్తంగా ఉండాలని, కార్మికులను గంధరగోళ పరిచే తప్పుడు ప్రకటనలు ఇప్పటికైనా మానుకోవాలని, లేని పక్షంలో కార్మికులు తగిన



గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు మెండే శ్రీనివాస్, సిహెచ్.వేణుగోపాల్, కారం సత్తయ్య, వంగల రాములు, పి.శ్రీనివాస రావు, నంది నారాయణ, బొంకూరు సురేష్, పులి ఈశ్వర్, ఆర్.సంపత్, కె.నరేష్, జె.హరీష్ తదితరులున్నారు.

# వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖనిలోని జవహర్‌లాల్ నెహ్రు స్టేడియంలో జూన్ 5న సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ అవతరణ దశాబ్ధి వేడుకల ఏర్పాట్లపై బుధవారం అధికారులతో కలిసి జిఎం చింతల శ్రీనివాస్ స్టేడియంను సందర్శించి, పరిశీలించారు. వేడుకల్లో భాగంగా ఫుడ్ కోర్ట్ స్టాల్స్, ప్రముఖ కళాకారులచే ధూంధాం, కనువిందు చేసే తెలంగాణ కల్చరల్ షో నిర్వహించం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూజిఎం రాంమోహన్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, డిజిఎం సివిల్ నవీన్, ప్రభాకర్, డిజిఎం ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బంగారు సారంగపాణి, శ్రావణ్ తదితరులున్నారు.






# పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

**- పోస్టాఫీస్ వద్ద తాగి నడుచుకుంటూ స్టేషన్ వద్దకు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన వృద్ధుడు ఎలావేని రాజయ్య ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు స్థానిక పోస్టాఫీస్ వద్ద తాగి, అక్కడి నుంచి నడుచుకుంటూ పోలీస్ స్టేషన్ సమీపానికి రాగానే గమనించిన పోలీసులు హుటాహుటిన సిఐ ఇంద్ర సేనా రెడ్డి, ఎస్‌ఐ విజయేందర్ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వచ్చి వెంటనే పోలీస్ వాహనంలో బాధితున్ని ఆసుపత్రికి తరలించారు. ఎక్కువ మొత్తంలో పురుగుల మందు సేవించడంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మధ్యన కొందరు పురుగుల మందుతో పోలీస్ స్టేషన్‌కు వచ్చి పురుగుల మందు తాగడం పోలీసులకు తలనొప్పిగా మారింది.

# నిరుపేద వివాహానికి ఆసరాగా బిఆర్ఎస్ నేతలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండలంలోని నామాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలోని అమ్మాయి నాగలక్ష్మి వివాహం సందర్భంగా ఎంపిపి జనగామ శరత్ రావు 50 కిలోల బియ్యం, కల్వకుంట్ల గోపాల్ 50 కిలోల బియ్యం మొత్తం క్వింటాల్ బియ్యాన్ని బిఆర్ఎస్ నాయకులు ఆ కుటుంబానికి అందించి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా ఆ కుటుంబీకులు బిఆర్ఎస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల బిసి సెల్ ఉపాధ్యక్షుడు గొడుగు శంకర్, చీకోటి నర్సింలు తదితరులున్నారు.

# సిఐఆర్ క్లబ్‌లో ఆటల పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా సిఐఆర్ క్లబ్‌లో బుధవారం యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలకు, పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఆర్జీ 2 సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. మహిళలకు, పిల్లలకు బాంబే ఇన్ సిటీ, బాల్ త్రో, బాల్ ఇన్ ద బాస్కెట్, మ్యూజికల్ చైర్ తదితర పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు తదితరులున్నారు.

# సింగరేణిలో నిర్వహించే తెలంగాణ దశాబ్ది వేడుకలకు జాతీయ సంఘాలను ఆహ్వానించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

జూన్ 5న రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో నిర్వహించే తెలంగాణ దశాబ్ది వేడుకలకు జాతీయ సంఘాలను ఆహ్వానించాలని యాజమాన్యాన్ని జాతీయ సంఘాల నాయకులు బి.జనక్ ప్రసాద్, కె.వీరభద్రయ్య, తుమ్మల రాజారెడ్డి, యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం పదవీ కాలం పూర్తయినప్పటికీ, ఒక్క టిబిజికెఎస్ యూనియన్‌ను మాత్రమే ఈ వేడుకలకు ఆహ్వానించడం హేయమైన చర్యని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఏ ఒక్క సంఘం మాత్రమే పాల్గొనడం వల్ల స్వరాష్ట్రం సాధించలేదని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను సింగరేణిలో జరిపిస్తున్నప్పుడు భాగస్వామ్యులుగా ఉన్న మిగతా అన్ని జాతీయ సంఘాలకు సమాన గౌరవంగా ఆహ్వానించి జరుగుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను సంతోషంతో, సానుకూల పరిస్థితులలో సంబరంగా జరపాలని అన్ని జాతీయ కార్మిక సంఘాలు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆహ్వానం అందించకపోతే పెద్ద ఎత్తున నిరసన చేపడుతామని అన్నారు.

# జమ్మికుంట మార్కెట్ యార్డును సందర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ సమ్మిరెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మార్కెట్ యార్డ్‌ను బుధవారం మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి సందర్శించారు. ఆయన రైతులకు భరోసా కల్పించి త్వరితగతిగా మార్క్ఫెడ్ మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఉత్తర తెలంగాణలో అతిపెద్ద మార్కెట్ యార్డ్ అయినా జమ్మికుంట మార్కెట్‌లో వెను వెంటనే మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని అధికారులతో మాట్లాడారు. రైతులను అప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకుని మార్కెట్ యార్డు అంతా కలియ తిరిగారు. అకాల వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నదని రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని, రైతులు అధైర్య పడవద్దని, తెలంగాణ సిఎం



కేసీఆర్ రైతుల పక్షపాతి అని అన్నారు. మార్క్ఫెడ్ మొక్కజొన్నల కొనుగోలుకు 350 కోట్లు కేటాయించారని తెలిపారు. కాబట్టి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, మార్కెట్ యార్డులోనే అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు ఆవుల తిరుపతి, మార్కెట్ సెక్రటరీ రెడ్డి నాయక్, మార్కెట్ సిబ్బంది, మార్క్ఫెడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యాక్షులుగా మ్యాకల రామకృష్ణ



**చొప్పదండి ప్రభాతవార్త:**
తెలంగాణ అంబేద్కర్ సంఘం చొప్పదండి మండలం ఉపాధ్యాక్షులుగా మ్యాకల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గడ్డం రమేష్‌ను నియమిస్తూచొప్పదండి నియోజక వర్గ అద్యక్షులు జిట్టపల్లి అనిల్‌కుమార్, చొప్పదండి మండల అద్యక్షులు దీకొండ కుమారస్వామి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమపై పెట్టిన బాద్యతను స్వలాభం కోసం కాకుండా బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి అయిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సిద్దాంతలను ప్రజల్లోకి తీసుకెళ్లి వాళ్లను చైతన్య పరుస్తూ జిల్లా రాష్ట్ర ఆదేశానుసారం మలుచుకుని విధి నిర్వహణను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన తెలంగాణ అంబేద్కర్ సంఘంరాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం, ఉమ్మడి జిల్లా అద్యక్షులు లంక రవీందర్‌కు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్‌కు చొప్పదండి నియోజక వర్గ అద్యక్షులు జెట్టిపల్లి అనిల్ కుమార్‌కు, చొప్పదండి మండల అద్యక్షులు దీకొండ కుమారస్వామి కి ఈ సందర్బంగావారు కృతజ్ఞతలు తెలిపారు.

## వరద కాలువతో ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టిన కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
మంగళవారం కురిసిన అకాల వర్షానికి 6వ వార్డులోని హౌసింగ్ బోర్డు కాలనీకి వరద కాలువ వల్ల ఎలాంటి ముప్పు వాటిల్లకుండా 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ అప్రమత్తమై ముందస్తు చర్యలు చేపట్టారు. వరద కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో తొలగించి క్లీన్ చేయించారు. హౌసింగ్ బోర్డు కాలనీలోని 6వ వార్డు ప్రజలకు అకాల వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పటిష్టమైన చర్యలు చేపట్టారు. ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, 6వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జమ్మికుంట మున్సిపల్ వార్డు అధ్యక్షుల ఎన్నికలు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 25, 9, 11 వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 25వ వార్డు కౌన్సిలర్ బచ్చు మాధవి శివ శంకర్ అధ్యక్షతన 25వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా నవ్వుల శ్రీనివాస చారి, ఉపాధ్యక్షులుగా పల్లబోయిన రాజేందర్, 9వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము అధ్యక్షతన 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పొనగంటి సురేష్, ఉపాధ్యక్షులుగా పి. రమేష్, 11వ వార్డు కౌన్సిలర్ బిట్ల కళావతి మోహన్ అధ్యక్షతన 11వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులుగా ఆకుల నారాయణ, ఉపాధ్యక్షులుగా పొనగంటి సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వావిలాల పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సన జవేరియా పర్యవేక్షణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధీలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల వైద్య సిబ్బంది పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ సిబ్బంది ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను, సిగరేట్ వినియోగం వల్ల వచ్చే నష్టాలను పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ధూమాపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31 తేదిన పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ లో వైద్యాధికారి డాక్టర్ సనా జవేరియా, డాక్టర్లు అపర్ణ, సంధ్యారాణి, కార్తీక్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, స్వరూప, అరుణ, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘ భవనానికి భూమి పూజ

**చొప్పదండి ప్రభాతవార్త:**
పట్టణ పరిధిలోని ఐదవ వార్డులో అంబెద్కర్ సంఘ భవనానికి శంఖుస్థాపన చేసి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల అభివృద్దే ధ్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. పట్టణాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుందని, గ్రామాల్లో మిషన్ భగీరథ పథకంతో మంచినీటిని అందిస్తున్నామని అందని గ్రామాలకు త్వరలోనే అందిస్తామని తెలిపారు. పట్టణాలు పచ్చదనంతో ఉండేందుకు హరితహరం కార్యక్రమం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూటికతీపించడం జరిగిందని అన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామాలకు గ్రామ పంచాయితీ భవనాలను మంజూరు చేయించడం జరుగుతుందని అన్నారు. కుల సంఘ భవనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, రైతులు వేదికలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, స్మశాన వాటికలను నిర్మాణం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఐదవ వార్డు కౌన్సిలర్ బిజిలి అనిత తిరుపతి, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, టిఆర్ఎస్‌పార్టీ మండల శాఖ అద్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్,నలుమాచు రామకృష్ణ, పెద్దెల్లి శ్రీనివాస్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాలను కాల్చే పొగాకు కు బానిస కావద్దు



**మల్యాల, ప్రభాత వార్త:**
కుటుంబాలను బుగ్గి పాలు చేసే పొగాకు ఉత్పత్తుల వాడకం నిలిపివేసి, సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితాలకు బాటలు వేయాలని మల్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మౌనిక అన్నారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు పొగాకు వల్ల జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. సిగరేట్ కాలిస్తే అది మన జీవితాన్ని కుటుంబాన్ని సర్వనాశనం చేసి కాల్చుతుందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని, ప్రతి ఒక్కరు ధూమపానానికి బానిసలు కాకుండా ఆరోగ్యంగా జీవించేందుకు పాటుపాడాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వచ్చిన రోగులతో కలిసి వైద్య సిబ్బంది ధూమపాన, పొగాకు కు వ్యతిరేకంగా సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మౌనికతో పాటు పిహెచ్‌ఈఎన్ నాగ లక్ష్మి, డిపిఎం దేవ్ సింగ్ తో పాటు ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## దప్పిక తీర్చుకునేందుకు వచ్చి కెనాల్ లో పడి గాయపడ్డ జింక

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండలం మానాల అటవీ ప్రాంతంలో ఓ వన్యప్రాణి దప్పిక తీర్చుకునేందుకు రాగా దాని వెంట వేట కుక్కలు వెంట పడి తరమడంతో గాయపడిన సంఘటన ఇది. స్థానికుల ద్వారా తెలిపిన సమాచారం మేరకు బుధవారం ఉదయం మానాల కాకతీయ కాలువలో చుక్కల జింక గాయపడి ఉన్న దాన్ని చూసి స్థానికులు అటవీ శాఖ అధికారులకు తెలిపారు. దీంతో అటవీ అధికారులు వెంటనే స్పందించి జింకను స్థానికుల సహాయంతో బయటకు తీయగా, జింకకు పలుచోట్ల గాయాలు గుర్తించారు. దీంతో అధికారులు మల్యాల పశు వైద్యాధికారి రాజ్ కుమార్ తో పాటు సిబ్బందిని రప్పించి ప్రాథమిక వైద్య చికిత్స జరిపించారు. వేసవి కావడంతో దప్పిక తీర్చుకునేందుకు కెనాల్ ప్రాంతంలో రాగానే కుక్కలు తరమడం వల్ల కెనాల్‌లో పడి జింక గాయాలైనట్లు భావిస్తున్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరిపై ఆరోపణలు చేస్తే సహించం



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించబోమని మహనీయుల ఆశయ సాధన సమితి అధ్యక్షుడు బొంకూరి కైలాసం అన్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కైలాసం మాట్లాడారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని అన్నారు. దళితుడినని చెప్పుకుంటూ బొంకూరి సురేందర్ (సన్నీ) చేస్తున్న అక్రమాలు తమకు తెలుసునని విమర్శించారు. విగ్రహాల పేరుతో ఎవరెవరి దగ్గర ఎంతెంత వసూలు చేశాడో తెలుసునని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో మూడవసారి ముచ్చటగా ఎమ్మెల్యేగా గెలిపించి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పైసలిస్తే తాను ప్రెస్‌మీట్ పెట్టలేదని, ప్రజల కోసం కష్టపడి పని చేస్తున్న దాసరి కోసం పెట్టడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కల్వల మల్లేష్, దాసరి కిషన్, అరికిళ్ల లక్ష్మణ్, కండె కర్ణాకర్, కాదాసి లింగమూర్తి, మంథని వెంకటేష్ తదితరులున్నారు.

# బీరప్ప స్వామి గుడికి మైక్ సెట్ వితరణ



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో బీరప్ప స్వామి గుడికి బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ మైక్ సెట్ అందజేశారు. గుడికి మైక్ సెట్ అడుగగానే వెంటనే స్పందించి మైక్ సెట్ ఇచ్చినందుకు బీరప్ప స్వామి గుడి కమిటీ సభ్యులు ఏగోలపు సదయ్య గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు మెంద చెన్నయ్య యాదవ్, దాడి రవి యాదవ్, నరేష్ యాదవ్, పుట్ట కనకయ్య యాదవ్, దేవయ్య యాదవ్, చిరంజీవి యాదవ్, కిరణ్ యాదవ్, ఉంద్రాల లక్ష్మయ్య యాదవ్, పంబాల వీరయ్య యాదవ్, మెండే గంగయ్య యాదవ్, పుట్ట దేవయ్య యాదవ్, బిజెపి నాయకులు మెండే సతీష్, మెండే అనిల్, బోయిని సంతోష్, మెండే కుమార్, పంబాల లక్ష్మణ్, పుట్ట నాగరాజు, పుట్ట శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, సంకరి కుమారస్వామి, దాడి రాజు తదితరులున్నారు.

## మహిళలకు ముగ్గుల పోటీలు



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియంలో బుధవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఏరియా సేవా అధ్యక్షురాలు సవితా మనోహర్ ముఖ్య అతిథిగా హాజరై రంగవల్లులను తిలకించారు. ఉత్తమంగా ఉన్న రంగవల్లులకు బహుమతులు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, లేడీస్ క్లబ్ సభ్యులు సుజన, లత, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు తదితరులున్నారు.

## సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు రూ.25వేల విరాళం



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు బుధవారం లయన్స్ క్లబ్ పెద్దపల్లి ఎలైట్ సెక్రటరీ సతీష్ రెడ్డి కుమారుడు శన్విత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాం॰శాలకు 25వేల రూపాయలు మరమ్మత్తుల కోసం విరాళంగా ప్రబంధకారిణి సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ వేల్పూరి సంపత్ రావు, సెక్రటరీ సరస్వతి మందిర్ సహ కార్యదర్శి సతీష్ రెడ్డి, సరస్వతి శిశు మందిర్ ప్రబంధకారిణి సభ్యులు ప్రెసిడెంట్ రేకులపల్లి శశాంక, ఉపాధ్యక్షులు తుడుపునూరి వెంకటేశం, సెక్రటరీ కావేటి రాజగోపాల్, ట్రెజరర్ బొడ్ల మహేష్, హనుమంత రావు, ప్రిన్సిపాల్ లక్ష్మణ్ తదితరులున్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు ఘన సన్మానం



**ముత్తారం, ప్రభాతవార్త.**

పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన జడల సురేందర్‌ను కెసిఆర్ సేవాదళం ముత్తారం మండల అధ్యక్షుడు ఎడ్ల సంతోష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా జడల సురేందర్‌ను శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రామక్రిష్టాపూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు తాటి నగేష్, యూత్ ఉపాధ్యక్షుడు నూనె నవీన్ పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న మంథని మున్సిపల్ చైర్ పర్సన్



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం జరిగిన శుభకార్యాల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. మండలంలోని ఖమల్మంపల్లి గ్రామంలో రావుల శేఖర్ గృహ ప్రవేశ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఆమె వెంట ఎంపిటిసి అల్లం తిరుపతి, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీశైలం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ల బొల్లంపల్లి రమేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దినేష్, బిఆర్ఎస్ నాయకులు ఉగ్గె మొగిలి తదితరులున్నారు. అదేవిధంగా ఓడేడు గ్రామానికి చెందిన విలేకరి పొలం చిరంజీవి స్వాతి దంపతుల కుమార్తె రాహిత్య నూతన వస్త్రాలంకరణలో పాల్గొని మున్సిపల్ చైర్ పర్సన్ శైలజ పాల్గొని ఆశీర్వదించారు. ముత్తారంలోని వెంకటలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో తోట రాధమ్మ కీ॥శే గట్టయ్య కుమార్తె రవళి వంశీల వివాహ వేడుకల్లో, అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఏగోలపు సమ్మయ్య కుమార్తె సహస్ర సురేందర్ వివాహ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ శైలజ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇద్దరి అంధులకు చూపు



**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలో నాంసానిపల్లి గ్రామంలో నూనె రాకేష్ (23) ప్రమాదంలో మరణించగా సదాశయ ఎఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో ఎల్‌విపి గాజుల సతీష్ సహకారంతో నేత్రాలు సేకరించి హైదరాబాద్ ఎల్‌విపి ఐ బ్యాంక్ కు పంపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత తల్లి మంజుల, సోదరి పవిత్ర, బాబాయ్ నూనె రమేష్, కుటుంబ సభ్యులకు సహకరించిన మినుగు సంతోష్, ఓజ్జ శ్రీనివాస్, పోతుగంటి రాజు, ఎల్‌విపి సతీష్ కు సదాశయ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కెయస్ వాసు, పృథ్వీరాజ్, లయన్ రాజేందర్, త్రివేది లు అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

## క్రీడలతో మానిసికోల్లాసం

**- కాంగ్రెస్ పార్టీ చొప్పదండి**

**నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

**గంగాధర ప్రభాతవార్త:**

క్రీడలు మానసిక శారీరకంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం అన్నారు. బూర్గుపల్లిలోని బుధవారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసం తో పాటు, శారీరక ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఓటమి నుండి పాఠాలు నేర్చుకుని విజయం వైపు పయనించాలని సూచించారు. అనంతరం విజేత కోనారావుపేట జటుకు యాభై వేల నగదుతో పాటు ట్రోఫిని రన్నరప్ బూర్గుపల్లి జట్టుకు 25 వేల నగదుతో పాటు ట్రోఫిని అందజేశారు. ఇందుకు సహకరించిన వొడ్నాల యుగ్నేష్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గాజుల రాకేష్, దూలం వీరేశం, రవి, తిరుపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించి కాటారం పిఏసిఎస్ చైర్మన్

**- ఆర్థిక సహాయం అందజేత**



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామానికి చెందిన పెరుక క్రిష్ణ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. ఆయన వెంట రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య, ఇబ్రహీం పల్లి సర్పంచ్ దబ్బెట సరోజన రాజేష్, మాజీ జడ్పిటిసి దుర్గం మల్లయ్య, కాటారం మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు డోలి అర్జయ్య, బిఆర్ఎస్ నాయకులు రాగమళ్ల మధు, చిరంజీవి, రమేష్, సంపత్, సమ మయ్య, గోగుల రాజేష్ తదితరులున్నారు.


## మైదబండలో పౌర హక్కుల దినోత్సవం

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం మైదబండ గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఆర్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంటరాని తనం నిర్మూలన, దళితులపై అత్యాచారాల నివారణ, దళితుల పట్ల వివక్ష చూపరాదని తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధునయ్యతోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీమహంకాళి బీరప్ప ఆలయ పునర్ ప్రతిష్టాపన కోసం విరాళం

**ఎలిగేడు,(ప్రభాతవార్త) :**
జూలపల్లి మండల కేంద్రంలో కురుమపల్లెలోని శ్రీ మహంకాళి బీరప్ప కమరతుల ఆలయ పునఃప్రతిష్టాపన సందర్భంగా కురుమ సంఘం పెద్ద మనుషులు జూలపల్లి సర్పంచుల పురం అధ్యక్షుడు ధారబోయిన నర్సింగ యాదవ్‌ను ఆలయ పునఃప్రతిష్టాపన కోసం ఆర్థిక సహాయం చేయాలని కోరగా వెంటనే స్పందించి తన తమ్ముడు ధారబోయిన మధుకర్ యాదవ్ యుఎస్ఏ ద్వారా వీరి తల్లిదండ్రులైన కీర్తిశేషులు ధారబోయిన శశికళ లింగయ్య యాదవుల జ్ఞాపకార్థం దేవతామూర్తుల విగ్రహం కోసం 60,000 వేల రూపాయలను కురుమ సంఘం అధ్యక్షుడు కోరే శ్రీనివాస్, కులపెద్దలు చిగుర్ల బీరయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపిటిసి ఒగ్గ



మల్లేశం, ఎలుక పెళ్లి ఐలయ్య, మేకల మల్లేశం, అమరగుండ ఐలయ్య, నిట్టు బండారి మల్లేశంలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ మంకాలమ్మ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం

**ఎలిగేడు,(ప్రభాతవార్త) :**
ఎలిగేడు గొల్ల కురుమల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ బీరప్ప కమరావతుల మాంకాలమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలు మండలంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఒగ్గు కళాకారుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ బీరప్ప కుమరావతుల కళ్యాణం నాగవెల్లి పట్నాన్ని అంగరంగ వైభవంగా చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ బీరప్ప స్వామికి మొక్కలని చెల్లించుకున్నారు. బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఎమ్మెల్సీ తానుపర్తి భాను ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావులు వేరువేరుగా హాజరై శ్రీ బీరప్ప స్వామికి ముక్కెల్లి చెల్లించుకున్నారు. దీని వెంట ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనర్సయ్య, సర్పంచి గొల్లె కావేరి భూమేష్, ధూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ కొక్కిరాల మహేశ్వరరావు, నర్సిని సుధాకర్



రావు, చక్రధర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపిటిసి మారం కొమురయ్యలతో పాటు గొల్ల కురుమల సంఘం, బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

**వేములవాడ, (ప్రభాతవార్త) :**
జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సాధారణ సమావేశం చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ ఎజెండాలో పొందుపరిచిన అంశాలను పాలకవర్గం సభ్యులతో చర్చించి అంశాలను ఆమోదం తెలపడం జరిగిందన్నారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పాలకవర్గం సభ్యులు చర్చించినట్లు తెలిపారు. వేములవాడ పట్టణంలో మున్సిపల్ నుండి చేయబోయే పలు అభివృద్ధి పనులపై పాలకవర్గం చర్చించారు. రానున్న




వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వార్డులలో సానిటేషన్‌పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ అన్వేష్, పబ్లిక్ హెల్త్ డిఈ తిరుపతి, ఏఈ నరసింహస్వామి, నర్మద, పాలకవర్గం, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ దవాఖానకు అరుదైన ఘనత

**వేములవాడ, (ప్రభాతవార్త) :**
వేములవాడ ప్రాంతీయ దవాఖానకు అరుదైన ఘనత లభించింది. ఆసుపత్రి ప్రారంభమైనప్పటి నుండి వందకు పైగా డెలివరీలు చేయడం రెండవసారి అని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రేగులపాటి మహేష్‌రావు తెలిపారు. మే నెలలో 140 డెలివరీలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, డెలివరీలో పాల్గొన్న వైద్య బృందాన్ని, సిబ్బందిని అభినందించారు. అందరూ సమిష్టిగా కృషిచేస్తే సాధించలేనిది ఏది లేదని అన్నారు. దవాఖాన సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చైతన్య సుధ, తిరుపతి,



సంతోషచారి, అనిల్ కుమార్, దీప్తి, వెంకటభరణి, రత్నమాల, జ్యోతి, నవీన్, అలేఖ్య, ప్రణతిరెడ్డి, పరమేశ్వరి, బిందు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీసాయిబాబా ఆలయంలో సంజయ్‌కుమార్ పూజలు

**కోరుట్ల, (ప్రభాతవార్త)**
భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు బాస్వ లక్ష్మీనర్సయ్య ఇంటిలో జరుగుతున్న శుభకార్యానికి వెళ్తున్న సమయంలో కోరుట్ల బీజేపీ నాయకులను కలిశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ సంజయ్‌కుమార్ పెళ్లి రోజు కావడంతో కోరుట్ల శ్రీసాయిబాబా ఆలయానికి రాగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.



ఆలయం చుట్టు ప్రదక్షిణలు నిర్వహించగా, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, బీజేపీ కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్‌కుమార్, జెఎన్.సునీత, సీనియర్ నాయకులు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి, పడాల తిరుపతిలతో పాటూ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి...

**చందుర్తి, (ప్రభాతవార్త) :**
తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లావణ్య మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని,



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామ గ్రామాన వేడుకలా 21 రోజులు జరుపుకోవాలన్నారు. ఇందుకు స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మజీద్, ఎంపిడివ రవీందర్, పిఆర్ డిఈ భూమేష్, ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ బత్తుల కమలాకర్, పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఏపీవో రాజయ్య పాల్గొన్నారు.

# వైద్యులను సన్మానించిన సర్పంచి గొల్లె కావేరి

**ఎలిగేడు,(ప్రభాతవార్త) :**



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో 16 రోజులుగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించి బుధవారం ముగింపు సందర్భంగా ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్‌లు వైద్యాధికారి నిస్సిక్రిష్టియనా తో పాటు వారి సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో 2457 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 304 కంటి అద్దాలను అందించారు. 894 మందికి కళ్లా ఆపరేషన్ కోసం రేఫర్ చేశారు. కంటి వెలుగు కార్యక్రమం ముగిసిందని వైద్యాధికారి నిస్సిక్రిష్టయనా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం దేవేంద్ర, ఆశాలు పాల్గొన్నారు.

## అందరూ కలిసి ఉండి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలి - తహసీల్దార్ నాగరాజమ్మ

**ఎలిగేడు,(ప్రభాతవార్త) :**



చిన్నకులం, పెద్దకులం అనే తేడాలు లేకుండా అందరూ కలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని తహసీల్దార్ నాగరాజమ్మ అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి ఎస్సీలపై వివక్ష చేపిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వివక్ష చేపినట్లయితే చట్టం ప్రకాం కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం సహభక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు, సర్పంచ్ కె. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఆర్ఐ రజిత, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పొగాకు వ్యతిరేక ర్యాలీలు

**ఎలిగేడు,(ప్రభాతవార్త) :**




ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎలిగేడు మండల కేంద్రంతో పాటు, జూలపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నిస్సిక్రిస్టియనా, జూలపల్లి వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి మాట్లాడుతూ పొగాకు వేయడం ద్వారా ఎన్నో ప్రాణాంతక వ్యాధులు వస్తాయన్నారు. గ్రామాల్లో అందరూ కలిసికట్టుగా ఉండి పొగాకును నిషేధించాలని కోరారు. పొగాకు ద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలకు చైతన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల చరిత్ర పుస్తకావిష్కరణ

*చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కవి, రచయిత అంతటి సదానందంగౌడ్ రచించిన గుండ్రాంపల్లి గ్రామదేవతలు శ్రీశ్రీశ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల చరిత్ర పుస్తకాన్ని గ్రామంలోని గౌడ సంఘంలో బుధవారం అఖిల భారత గౌడ సంఘం జాతీయ అధ్యక్షుడు కూరెళ్ల వేములయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశంగౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ఆలయ విశిష్టత, అమ్మవార్లు ఈ ప్రాంతంలో కొలువై గ్రామ ప్రజలను కాపాడు తున్న అంశాలకు సంబంధించిన ఎన్నో విషయాలను సేకరించి పుస్తక రూపంలో సమాజానికి, భవిష్యత్ తరాలకు అందించేందుకు సదానందం చేసు_్తన్న కృషి అభినందనీయమన్నారు. ఇటీవలే అమ్మవారి చరిత్రలపై పాటలను కూడా సీడీ రూపంలో తీసుకువచ్చారని తెలిపారు. అనంతరం సదానందంను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, సంఘం



అధ ్యక్షుడు బొడిగె బక్కశెట్టి, కౌండిన్య యువజన సంఘువ అధ్యక్షుడు బొడిగె ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్, బత్తుల మల్లేశం గౌడ్, వీరమల్ల కార్తీక్‌గౌడ్, నందగిరి ఆంజనేయులుగౌడ్, బొడిగె అంజయ్య, బత్తుల దేవయ్య, చెరుకు రామలింగం, పానుగుల్ల వెంకటేష్, గోపగోని లింగస్వామి, నమ్ముల అనిల్‌గౌడ్, బొడిగె విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

*చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త*



తమతో పాటు కలిసి చదువుకున్న బాల్య మిత్రుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో తోటి మిత్రులు స్పందించి భాదిత కుటుంబానికి అండగా నిలిచి ఉదారతను చాటుకున్నారు. మండలంలోని నేరడ గ్రామానికి చెందిన లోగండి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 1995-96 విద్యా సంవత్సరంతో ఆయనతో పాటు పదవ తరగతి చదివిన బాల్య మిత్రులు తోటి స్నేహితుల నుండి సేకరించిన రూ. 35 వేలు నగదును బుధవారం సత్యనారాయణ భార్యకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గంజి శ్రీనివాస్, భీష్మాచారి, చెదురువెల్లి మల్లేష్, వడ్డేగాని రమేష్, శ్రీనివాస్, కొంపల్లి రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి : ఎంపిపి

*కట్టంగూర్, మే 31 ప్రభాతవార్త*



దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య సూచించారు. ఈమేరకు బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జూన్ 2నుండి 21రోజుల పాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాలు అన్నిశాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ పోరెండ్ల సునీత, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిఓ మహ్మద్ ఆథర్‌ఫర్వేజ్, ఎపిఓ కడియం రాంమోహన్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పెద్దకాపర్తి ఉచిత దంత వైద్య శిబిరం

*చిట్యాల రూరల్, మే 31 ప్రభాతవార్త*



నార్కెట్‌పల్లి కామినేని దంత వైద్యశాల వారి సౌజన్యంతో మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలోని పంచాయితీ కార్యాల ఆవరణలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి వచ్చిన వారి దంతాలను వైద్యులు పరీక్షించి తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర ్భంగా ఆసుపత్రి పిఆర్‌వోలు చంద్రశేఖర్, నర్సి ంగ్‌రావు ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ధూమపానం వలన కలిగే అనర్ధాలను వివరించారు. పొగాకు ఉత్పత్తులను ఉపయోగించవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశోద్రాషా, డాక్టర్ రాధికమి త్ర, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, నాయకులు ఆవుల జానయ్య, ఏర్పుల దామోదర్, చేకూరి మల్లేష్, ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ శతాబ్ధి వేడుకలను విజయవంతం చేయాలి

*వేములపల్లి, మే 31 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని రైతుబంధుసమితి వేములపల్లి మండల కో-ఆర్డినేటర్ మాలి శంకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ధి ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం అనంతరం తొమ్మిదేళ్ల కాలంలో మండలంలో సాధించి ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 3వ తేదీన శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో క్లస్టర్ పరిధిలోని రైతులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. క్లస్టర్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, ప్రజలు భాగస్వాములై రైతు దినోత్సవం వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. రైతు దినోత్సవం వేడుకల్లో పాల్గొనే రైతులందరికీ సామూహిక భోజనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప ఆలయ ప్రతిష్టాపనోత్సవాలు

### భారీగా హాజరైన భక్తజనసందోహం

### అయ్యప్ప నామస్మరణలతో మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

*నకిరేకల్, మే 31 ప్రభాతవార్త*

ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అన్న నామస్మరణలతో నకిరేకల్ పట్టణమంతా మారుమోగింది. నియోజకవర్గకేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీఅయ్యప్పస్వామి ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలను ఆలయకమిటీ వారు కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు ఈ మహోత్సవంలో పాల్గొని స్వామివారి సేవలో తరించారు. ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ప్రాత:కాల పూజ, ప్రతిష్టాహోమాలు, ఉదయం 8.12గంటల నుంచి చిత్తా నక్షత్రయుక్త మిధున లగ్న శుభ పుష్కరాంశ యందు యంత్ర ప్రతిష్టాపన, విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజ స్థంభం, నవగ్రహాల, కలశ ప్రతిష్ట, బింబకళన్యాసము, ప్రాణ ప్రతిష్ట, పూర్ణాహుతి, మహాదాశీర్వచనము కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. తిరిగి సాయంత్రం 6.30గంటలకు అయ్యప్ప భక్తుల కొరకు మహా పడి పూజ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించి అనంతరం అల్పాహారం నిర్వహించారు. కాగా మూడు రోజులపాటు జరిగిన ఈ ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాల్లో విశిష్ట అతిథిగా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. అదేవిధంగా మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం, వేదాసు వెంకయ్య, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్, మున్సి పల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, శ్రీసాబాదకాల్వ సుధాకర్‌చార్(హరినారాయణ గురుస్వామి), ఆలయ పూజారి వావిలాల నాగఫణివర్మలతోపాటు పలువురు



ప్రజాప్రతినిధులు, అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.

### ఫలించిన ఆలయ నిర్మాణ కమిటీ శ్రమ..పూర్తయిన అయ్యప్ప ఆలయం...

శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి అయ్యప్పగుడి నిర్మాణ కమిటీ ఎంతో శ్రమించింది. భక్తులను సేకరించడం, విరాళాలను సేకరించడం, ఆలయాన్ని నిర్మాణంలో డిజైన్ల రూపకల్పన, వస్తువుల సేకరణ, సామగ్రి సేకరణ వంటి ఎన్నో కార్యక్రమాలను ఆలయ నిర్మాణ కమిటీ ఎంతో చాకచక్యంగా, భక్తిశ్రద్ధలతో చేపట్టి స్వామివారి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. కాగా అయ్యప్ప గుడికి నిర్మాణ కమిటీకి గౌరవ సలహాదారులుగా నారి బక్కులు,పన్నాల రాఘవరెడ్డి, గౌరవాధ్యక్షులుగా బ్రహ్మదేవర రాంమోహన్,కొండ శ్రీనుగౌడ్,అధ్యక్షులుగా నూకల రఘునందన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వీరవెల్లి రఘునాథ్, రావిరాల మల్లయ్య, కనుకుంట్ల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నారి రామచంద్రయ్య, కోశాధికారిగా గర్రె మురళి, సహాయ కార్యదర్శులుగా దేవరశెట్టి పెద్ద శ్రీనివాసులు,గుండా గోపిలతోపాటు కార్యవర్గ సభ్యులుగా రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పాలవెల్లి విశాఖ,వార్త నల్లగొండ జిల్లా బ్యూరో చీఫ్



శేషరాజుపల్లి వీరస్వామి, తేలుకుంట్ల రాజు,చింతల యాదయ్య,నడికుడి వెంకటేశ్వర్లు, అబ్బగోని జయకృష్ణ, గోపిశెట్టి గిరిబాబు, గద్దపాటి సురేష్,ఆరాల వెంకటేశ్వర్లు,నారి రామచంద్రయ్య, పాలవెల్లి విశాఖ,పాదూరి వెంకట్‌రెడ్డి, రావిరాల జగదీష్‌స్వామి,ఎదుళ్ల రామకృష్ణారెడ్డి తదితరులు ఆలయ నిర్మాణానికి ఎంతో శ్రమించారు.

### ప్రజాప్రతినిధులకు, భక్తులకు ధన్యవాదాలు : చైర్మన్ రఘునందన్‌రెడ్డి

శ్రీహరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్టాపన ఉత్సవాలకు విచ్చేసి స్వామి వారి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, భక్తులకు, అయ్యప్పమాలధారలకు, వివిధ ఏర్పాట్లను సమీక్షించిన కమిటీ సభ్యులకు శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నూకల రఘునందన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన శ్రీహరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామివారి సేవలో పాత్రులయ్యారన్నారు.

# శ్రీనివాస్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష,ఎస్పీ భాస్కర్





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా మల్యాల మండలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ మండలోజు శ్రీనివాస్ తన ఛాయచిత్ర ప్రతిభకు, ఆర్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ కలకత్తా వారు అందించిన ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ చేతుల మీదుగా అందించారు. శ్రీనివాస్ తీసిన ఫోటోలను చూసి కలెక్టర్ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఫోటోగ్రఫీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముఖ్య అధికారులతో సమీక్ష

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వకీలుపల్లి గని ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై ముఖ్య అధికారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ప్రాజెక్ట్ అధికారి మదన్ మోహన్, ఏరియా రక్షణాధికారి బచ్చ రవీందర్, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీక్రిష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి పివి.రమణ, పర్యావరణ అధికారి సురేష్ బాబు, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.




# పకడ్బందీగా దశాబ్ది వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించాలి

**- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు**

**- రాష్ట్ర దశాబ్ధి వేడుకల నిర్వహణపై రివ్యూ నిర్వహించిన శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో రాష్ట్ర దశాబ్ధి వేడుకలను పకడ్బందీగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి.భాను ప్రసాద్ రావు అన్నారు. బుధవారం సాయంత్రం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ భాను ప్రసాద్ రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, ఎమ్మెల్యేలు దాసరి మనోహర్ రెడ్డి, కోరుకంటి చందర్‌లతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల ఏర్పాట్లపై రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ప్రత్యేకంగా రాష్ట్రం ఏర్పడిన తరువాత మారిన పరిస్థితులను స్పష్టంగా వివరించరాలని అన్నారు. జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలు పకడ్బందీగా చేయాలని, వేడుకలలో పాల్గొనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతంగా వేడుకలు నిర్వహించాలని అన్నారు. ప్రతి శాఖ నుంచి గ్రామాల వారీగా, మండలాల వారీగా జరిగిన అభివృద్ధి పనులను, ప్రజలకు అందించిన వివిధ సంక్షేమ పథకాలు, దాని వల్ల కలిగిన లబ్ధిసంపూర్ణగా వివరించాలని అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత విద్యుత్, తాగునీటి సౌకర్యం, సాగునీరు, రోడ్లు, సంక్షేమం, ఇలా ప్రతి రంగంలో అద్భుత విజయాలు సాధించామని, వాటి గణాంకాలతో సహా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. దశాబ్ధి వేడుకల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ దశాబ్ధి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సంపూర్ణ సహకారం ప్రజాప్రతినిధుల తరుపున అందిస్తామని, ప్రతి కార్యక్రమ నిర్వహణ సమయంలో చేసే ఏర్పాట్లపై ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలకు ఎలాంటి చిన్న అసౌకర్యం కలగకుండా అదనపు సౌకర్యాల కల్పనకు సహకరిస్తామని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కట్టుదిట్టంగా వేడుకలను నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, తహశీల్దార్‌లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనాల నిర్మాణాలు త్వరితగతిన

# పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

**- కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం**

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం ప్రభుత్వంను డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఉర్దూ మీడియం, బాలికల పాఠశాల, శివాజినగర్ జడ్పిహెచ్ఎస్‌లను కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు సందర్శించారు. ఈ మేరకు జెట్టి లింగం మాట్లాడుతూ గత కొన్ని నెలల క్రితం ఉర్దూ మీడియం, బాలికల పాఠశాల, శివాజినగర్ జడ్పిహెచ్ఎస్‌లను డిఎస్‌మెంట్ చేసిన విషయం తెలిసిందేనని మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతన భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినా కానీ గతంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ ఉండడంతో కాంట్రాక్టర్లు నాలుగుసార్లు వేలేదన్నారు. సంశయంలో ఉండి ఇప్పుడు పనులు చేపట్టినటువంటి కాంట్రాక్టర్ కూడా డబ్బులు వస్తాయో లేదో అని అనుమానంతో పనులు నత్తనడకన కొనసాగిస్తున్నాడు ఒక స్కూల్ తిరిగి ప్రారంభం అవ్వడానికి సరిగ్గా పది రోజులు కూడా లేదన్నారు. ఎంఈఓని ఇట్టి పనులకు సంబంధించి నిధుల గురించి వివరణ కొరగా పనిని బట్టి ఎంబి రికార్డు చేసిన తర్వాత బిల్లు చెల్లిస్తానని తెలిపారు. కానీ ఇప్పటి వరకు చేసిన పనులకు సంబంధించి ఒక్క రూపాయి కూడా బిల్లులు చెల్లించలేదన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులను ఒక పూట భాగంలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు మధ్యాహ్నం పూట ఆరవ తరగతి నుండి పది వరకు నిర్వహిస్తున్నారాని తెలిపారు. దీని వల్ల విద్యార్థులు చదువు నష్టపోతున్నారాని విద్యార్థుల చదువు సజావుగా సాగితేనే భవిష్యత్ బాగుంటుందని ఇట్టి విషయమై భవన నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని కా ంట్రాక్టర్లకు బిల్లులు వెనువెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం మంచినీరు వీటిపై నిధులు ఇవ్వకుండా రాష్ట్రాన్ని అప్పులు పాలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. పాఠశాలలు పున:ప్రారంభం కాకముందే టీచర్ల బదిలీలను చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అందె మారుతి, యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడ జెట్టి లింగం, బొడ్ల ఆనంద్, ఆకుల రాము, తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లులను

# ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

మొదటి పేజి తరువాయి...



మండలంలోని మోహన క్రిష్ణా రైస్ మిల్, భవాని శంకర్ రైస్ మిల్, లక్ష్మినారాయణ రైస్ మిల్, వరలక్ష్మి రైస్ మిల్, హరి శంకర్ రైస్ మిల్, భవాని ఎంఆర్ రైస్ మిల్‌లను తనిఖీ చేసిన కలెక్టర్ ధాన్యం సకాలంలో దించుకోకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు అలాట్ చేసిన ధాన్యాన్ని తప్పనిసరిగా దించుకోవాలని, రైస్ మిల్లర్లకు గూడెంలో స్థలం కొరత సమస్య ఉంటే తాత్కలికంగా ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్థలం కల్పిస్తామని, వారి కేటాయిచిన ధాన్యాన్ని మాత్రం తప్పనిసరిగా దించుకోవాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి తోట వెంకటేష్, సంబంధిత అధికారులున్నారు.

# నిత్య విద్యుత్ కోతలతో పీచుపల్లి గ్రామస్థుల నరకయాతన

**- వారంలో నాలుగు రోజులు కోతలే, ట్రాన్స్‌కో శాఖ నిర్లక్ష్యం**

**- గ్రామపంచాయితీ మంచినీటి (నల్లా) సరఫరా కూడా ఉండదు**

**- చిగురుమామిడి మండలంలో మా గ్రామస్థుల గోడు పట్టదా**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం పరిధిలో పదిహేడు గ్రామాలు ఉంటాయి. పదహారు గ్రామాల్లో నిరంతర విద్యుత్ కోతలు ఉండవు. ఒక వేళ అప్రకటిత కోతలు విధించినా గంటో, రెండు గంటల లోపో పునరుద్ధరణ చేస్తారు. కానీ చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి గ్రామంలో మాత్రం విద్యుత్ శాఖ పనితీరు, సిబ్బంది నిర్లక్ష్యం వలన సంవత్సర కాలంగా నరకం చూస్తున్నామని గ్రామస్థులు ప్రభాతవార్తతో అంటున్నారు. చిన్న వర్షం, గాలి దుమారం వచ్చిందో కరెంట్ కట్. ఆ రోజంతా సరఫరా ఉండదు, ఇక రాత్రి సమయంలో పోయిన కరెంట్ రెండు రోజుల వరకు కూడా దిక్కు ఉండదని అంటున్నారు. సింగిల్ ఫేజ్, త్రీఫేజ్ ఏది కూడా ఇవ్వరు. కొన్ని సందర్భాల్లో సింగిల్ ఫేజ్ ఇచ్చి రెండు రోజుల వరకు త్రీఫేజ్ ఇవ్వకపోవడం వలన గ్రామపంచాయితీ నల్లా నీటి సరఫరా కూడా ఆగిపోతుందని గ్రామస్థులు అంటున్నారు. ఈ విషయంపై గ్రామస్థులను ట్రాన్స్‌కో సిబ్బందిని ప్రభాతవార్త వివరణ కోరగా లైన్ల ప్రాబ్లం, లైన్ ఆగడం లేదని అంటున్నారని చెబుతున్నారు. సమీపంలోని క్రషర్‌లో, డాంబర్ ప్లాంట్‌లో మాత్రం నిరంతరాయంగా త్రీఫేజ్ సప్లయి ఉంటుందని గ్రామస్థులు అంటున్నారు. గ్రామంలో విద్యుత్ సరఫరాలో సమస్య ఉన్నప్పుడు క్రషర్, డాంబర్ ప్లాంట్‌లో సరఫరా ఏవిధంగా ఉంటుందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇలా ఏడాది కాలంగా విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని, ఇంకా ఎన్ని రోజులు ఈ నరకం అనుభవించాలని విద్యుత్ అధికారులను అడుగుతున్నారు. మా గ్రామంలోనే ఈ విధంగా విద్యుత్ సమస్య ఎందకు నెలకొంది. దీనికి శాశ్వాత పరిష్కారం లేదా అని మండల ఉన్నత అధికారులను, ప్రజాప్రతినిధులను పీచుపల్లి గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. రెండు రోజుల కిందట జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పీచుపల్లి గ్రామ విద్యుత్ సమస్య, నిరంతర కోతలపై ఎంపిటీసీ పెసరి జమున-రాజేశం విద్యుత్ అధికారులను నిలదీశారు. ఎందుకు ఈ ఒక్క గ్రామంలో విద్యుత్ సరఫరాలో తరుచు అంతరాయం కలుగుతుందో సిబ్బందితో ఫీల్డ్ విచారణ చేయించి గ్రామస్థులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని ఎంపిటీసీ జమున కోరుతున్నారు.

